TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# శాసనసభ

తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 115 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | మంగళవారం 01 అక్టోబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

## దసరా లోపు 11 వేల మందికి ఉపాధ్యాయ నియామక పత్రాలు అందిస్తాం

- బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో 7,857 పోస్టులను మాత్రమే భర్తీ చేసిందని విమర్శ
- కాంగ్రెస్ 30 రోజుల్లోనే 30 వేల ఉద్యోగ నియామక పత్రాలను అందించిందని వెల్లడి
- తక్కువ సమయంలో డీఎస్సీ ఫలితాలు ఇచ్చామన్న ముఖ్యమంత్రి




**శాసనసభ / హైదరాబాద్ :** దసరా లోపు కొత్త ఉపాధ్యాయ నియామక పత్రాలు అందిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సచివాలయంలో ఈరోజు ఆయన డీఎస్సీ ఫలితాలను విడుదల చేశారు. 11,062 పోస్టుల భర్తీకి జులై 18 నుంచి ఆగస్ట్ 5వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించారు. ఫలితాలు విడుదల చేసిన తర్వాత సీఎం మాట్లాడుతూ... దసరా నాటికి సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేస్తామన్నారు. అక్టోబర్ 9న ఎల్బీ స్టేడియంలో నియామక ఉత్తర్వులు అందిస్తామన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లకు ఒకసారి మాత్రమే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిందని ముఖ్యమంత్రి విమర్శించారు. గత పదేళ్ల కాలంలో 7,857 పోస్టులను మాత్రమే భర్తీ చేసిందన్నారు.

వివరాలు »»2లో

## ఎక్కడ కూల్చివేతలు జరిగినా హైడ్రానే చేసినట్లుగా భావించొద్దు

- హైడ్రాపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని వ్యాఖ్య
- ఔటర్ రింగ్ రోడ్డు వరకే హైడ్రా పరిమితమని స్పష్టీకరణ
- మూసీ ప్రాజెక్టుతో హైడ్రాకు సంబంధం లేదన్న కమిషనర్



**శాసనసభ / హైదరాబాద్ :** హైడ్రా అంటే కూల్చివేతలు మాత్రమే కాదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. ఎక్కడ కూల్చివేతలు జరిగినా హైడ్రానే చేసినట్లుగా భావించవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ... హైడ్రాపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. హైడ్రా పరిధి హైదరాబాద్‌లో ఔటర్ రింగ్ రోడ్డు వరకే పరిమితమని స్పష్టం చేశారు. కూల్చివేతలన్నీ హైడ్రా చేసినట్లు కాదన్నారు.ఇతర రాష్ట్రాల్లోని కూల్చివేతలను కూడా హైడ్రాకు ఆపాదిస్తున్నారన్నారు. హైడ్రా పేదల నివాసాల జోలికి వెళ్లడం లేదన్నారు. చెరువులు, కుంటలు, నాలాల రక్షణే హైడ్రా కర్తవ్యమని వెల్లడించారు. వరదల్లో రోడ్లు, ఇళ్లు మునగకుండా హైడ్రా చర్యలు తీసుకుంటుందన్నారు. మూసీనదిలో ఎలాంటి కూల్చివేతలను హైడ్రా చేపట్టడం లేదన్నారు. మూసీ పరీవాహకంలోని ఇళ్లపై మార్కింగ్‌ను హైడ్రా చేయలేదని స్పష్టం చేశారు. మూసీ సుందరీకరణ ఒక ప్రత్యేక ప్రాజెక్టు అని, దీంతో హైడ్రాకు ఎలాంటి సంబంధం లేదని వెల్లడించారు. మూసీ ప్రక్షాళనను మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చూస్తోందన్నారు.

## ఫొటోను అసభ్యకరరీతిలో పోస్ట్ చేశారు
## మంత్రి కొండా సురేఖ కంటతడి




**శాసనసభ / హైదరాబాద్ :** తమ పట్ల అసభ్యకరంగా పోస్టులు పెట్టారంటూ మంత్రి కొండా సురేఖ కంటతడి పెట్టారు. "ఓ మహిళనైన నా పట్ల చాలా అసహ్యంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. చాలా ఇబ్బందికరమైన ఫొటోలు పెట్టారు. వీళ్లకు షాదీ ముబారక్ ఎవరు ఇచ్చారు?" అంటూ పోస్ట్ పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు, మంత్రి కొండా సురేఖ ఫొటోలను పెట్టి కొంతమంది సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. ఈ పోస్ట్ అసభ్యకరరీతిలో పెట్టి, అవమానించారని సురేఖ ధ్వజమెత్తారు.ఈ పోస్టును చూశాక తాను నిన్నటి నుంచి అన్నం తినలేదని, నిద్రకూడా పోలేకపోయానన్నారు. ఓ కార్యక్రమంలో బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఓ చెల్లికి ఇచ్చినట్లు తన మెడలో చేనేత నూలు దండ వేశారని, దీనిని తప్పుగా చిత్రీకరించడం ఏమిటని నిలదీశారు. ఈ ఫొటోపై బీఆర్ఎస్ వాళ్లు ట్రోలింగ్ చేస్తున్నారన్నారు.నీ ఇంట్లో చెల్లిని ఇలాగే అంటే ఊరుకుంటారా? పశువుల కంటే హీనంగా ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. కేటీఆర్ గారూ, ఈ ఫొటోను మీ చెల్లికి, తల్లికి చూపించు... వాళ్లు కరెక్ట్ అంటే అప్పుడు మాట్లాడు అన్నారు. ఈ ఫొటోకు సంబంధించి తాము సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. ఇకపై సహించేది లేదన్నారు. ఇది అటవిక ప్రవర్తన అని విరుచుకుపడ్డారు. కేటీఆర్ క్షమాపణ చెప్పాలని లేదంటే బట్టలిప్పి ఉరికిస్తామని హెచ్చరించారు. పదేళ్లు దోచుకున్న బలుపు ఇంకా తగ్గలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కొండా సురేఖపై సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్ట్...
### స్పందించిన హరీశ్ రావు

- మహిళలను గౌరవించడం మన బాధ్యత అన్న హరీశ్ రావు
- మహిళల పట్ల అగౌరవంగా ప్రవర్తించడాన్ని ఎవరూ సహించరని స్పష్టీకరణ
- కొండా సురేఖకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నానన్న



**శాసనసభ / హైదరాబాద్ :** మంత్రి కొండా సురేఖపై సోషల్ మీడియా వేదికగా జరిగిన ట్రోలింగ్ మీద బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. కొండా సురేఖ పట్ల జరిగిన ఘటనను ఆయన ఖండించారు. ఇలాంటి వికృత చేష్టలు సరికాదన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.మహిళలను గౌరవించడం మనందరి బాధ్యత అని, వారి పట్ల అగౌరవంగా ప్రవర్తించడాన్ని ఏ ఒక్కరూ సహించరని తెలిపారు. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ అయినా, వ్యక్తిగతంగా తాను అయినా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. కొండా సురేఖకు కలిగిన అసౌకర్యానికి తాను చింతిస్తున్నానని హరీశ్ రావు పేర్కొన్నారు.సోషల్ మీడియా వేదికగా జరిగే ఇలాంటి పైశాచిక చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో అందరు కూడా బాధ్యతగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

## తిరుపతి లడ్డూ కల్తీ అంశంలో ఏఆర్ డెయిరీపై కేసు నమోదు...
## హైకోర్టును ఆశ్రయించిన సంస్థ ఎండీ




**అమరావతి / శాసనసభ :** తిరుపతి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడారన్న అంశంలో నేడు కీలక పరిణామం చోటుచేసుకుంది. గత ప్రభుత్వ హయాంలో టీటీడీకి నెయ్యి సరఫరా చేసిన తమిళనాడుకు చెందిన ఏఆర్ డెయిరీ ఫుడ్స్ సంస్థపై తిరుపతిలో కేసు నమోదైంది. కల్తీ నెయ్యి సరఫరా చేశారంటూ టీటీడీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో, ఏఆర్ డెయిరీ ఎండీ రాజశేఖరన్ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. అరెస్టుతో పాటు ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని కోరుతూ, ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. నెయ్యి శాంపిల్స్ ను విశ్లేషించడంలో ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ నిర్దేశించిన నిబంధనలను అనుసరించలేదని తన పిటిషన్ లో ఆరోపించారు. ముందస్తు బెయిల్ మంజూరు కోసం ఎలాంటి షరతులు విధించినా కట్టుబడి ఉంటానని రాజశేఖరన్ పేర్కొన్నారు. రాజశేఖరన్ పిటిషన్ రేపు విచారణకు వచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

## కోల్‌కతా హత్య కేసులో సీబీఐ, బెంగాల్ సర్కార్‌పై సీరియస్..




## పోలీసు ఉన్నతాధికారులతో సీఎం కీలక సమీక్ష.. ఆ కేసుల్లో దర్యాప్తుపై ఆరా..




వివరాలు »»2లో

## ఎక్కువశాతం చెరువులను కబ్జా చేసింది బీఆర్ఎస్ నేతలే

2




**శాసనసభ / హైదరాబాద్ :** అన్ని పార్టీల ఎన్నికల అజెండాలో మూసీ ప్రక్షాళ ఉందని, మూసీ పరివాహకంలో ఇప్పటివరకు ఒక్క పేదవాడి ఇల్లు కూడా కూల్చలేదని పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఈ విషయంలో విపక్షాలు కావాలనే రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు.మూసీ పరివాహకంలో ఇప్పటివరకు ఏ ఒక్క పేదవాడి ఇల్లు కూల్చలేదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. అరగంట వాన పడితే హైదరాబాద్ పరిస్థితి దారుణంగా అవుతోందన్న మహేశ్‌కుమార్, గత పదేళ్లలో 1500 చెరువులు కబ్జాకు గురయ్యాయని వెల్లడించారు. ఇందులో ఎక్కువ శాతం బీఆర్ఎస్ నేతలే ఆక్రమించుకున్నారన్న కాంగ్రెస్ నేత, దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఇప్పుడు వారి వైఖరి ఉందని మండిపడ్డారు.పేద, మధ్య తరగతి కుటుంబాలకు అన్యాయం చేస్తున్నామని దుమ్మెత్తి పోస్తున్న గులాబీ నేతలు, అప్పట్లో రైతులకు బేడీలు వేసి తీసుకెళ్లలేదా? అని మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళన అన్ని పార్టీల అజెండాలో ఉందని వివరించారు. దేశంలోనే అత్యంత కలుషితమైనదిగా మూసీనదికి పేరు ఉందని, కేవలం ఇప్పటివరకు నదీ వ్యర్థాలు మాత్రమే తొలగించినట్లు తెలిపారు.

## పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై నెతన్యాహుతో మాట్లాడాను




- ఇజ్రాయెల్ పై హమాస్ దాడులతో మొదలైన మారణహోమం
- పగతో రగిలిపోతున్న ఇజ్రాయెల్
- హమాస్, హెజ్బొల్లా, హౌతీ మిలిటెంట్లపై నిప్పుల వర్షం
- శాంతి స్థాపన, స్థిరత్వం నెలకొల్పే చర్యలకు తమ మద్దతు ఉంటుందన్న మోదీ

2

## మొదట హైడ్రా కార్యాలయాన్ని కూల్చాలి రేవంత్ రెడ్డి గారూ...



- నాలాపై ఉన్న హైడ్రా ఆఫీస్‌తో పాటు జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని కూల్చేయాలన్న కేటీఆర్
- 60 ఏళ్ల పాటు పాలించిన కాంగ్రెస్ చెరువులను ఎందుకు గుర్తించలేదని ప్రశ్న
- రేవంత్ రెడ్డి లక్కీడ్రాలో వచ్చారని విమర్శ

2

# ధైర్యం కోల్పోవద్దు.. బుల్డోజర్లకు అడ్డుపడతాం



శాసనసభ / హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పరిధిలోని హైదర్‌గూడలో సోమవారం పర్యటించారు. మూసీ ప్రాజెక్టు బాధితులను పరామర్శించారు. అండగా ఉంటామని వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1920 నుంచి 2020 వరకు మూసిలో ఎలాంటి సమస్య తలెత్తలేదన్నారు. 2020లో తొలిసారిగా భారీ వర్షం కురవడంతో ఇబ్బందులు వచ్చాయని గుర్తు చేశారు. అప్పుడు కూడా కేసీఆర్ ప్రజలకు ఇబ్బందులు పెట్టవద్దన్నారన్నారు. కానీ కాంగ్రెసోళ్లే పర్మిషన్ ఇచ్చి, వాళ్లే రిజిస్ట్రేషన్ చేసి, వాళ్లే ఇళ్లను కూలగొడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంలో కుడి చేయి ఏం చేస్తుందో.. ఎడమ చేయికి తెలియటం లేదన్నారు. రేవంత్ రెడ్డి ఒక అన్ ఫిట్, అసమర్థ సీఎం అని, ఇక్కడ మార్కింగ్ ఇచ్చిన బిల్డింగ్లకు సంబంధించి విలువ లెక్కిస్తే దాదాపు వెయ్యి కోట్ల వరకు ప్రజల ఆస్తి ఉంటుందన్నారు. 2400 కిలోమీటర్లు ఉన్న నమామీ గంగే ప్రాజెక్ట్ కోసం రూ.40వేల కోట్లు ఖర్చు చేశారని, 55 కిలోమీటర్ల మూసీకి మాత్రం రూ.లక్షా 50 వేల కోట్లంట అంటూ విమర్శించారు. ఢిల్లీ కాంగ్రెస్‌కు రూ.25వేల కోట్లు పంపటానికే రూ.లక్షా50 వేల కోట్లు ప్రాజెక్ట్ పెట్టుకున్నారని ఆరోపించారు. వాళ్ల బుల్డోజర్లకు అడ్డుగా మేముంటామని, ధైర్యం కోల్పోవద్దన్నారు. హైదరాబాద్‌లో లక్షల మంది వాళ్ల ఇళ్ల కోసం ఆందోళన చెందుతున్నారని, హైదరాబాద్‌లో ప్రజలు బీఆర్ఎస్‌ను గెలిపించుకుని కక్ష పెట్టుకుని ఈ కుట్ర చేస్తున్నారన్నారు. ఉత్తర ప్రదేశ్‌లో బుల్డోజర్ రాజ్ నహీ ఛలేగా అని రాహుల్ గాంధీ అంటాడని, మరి తెలంగాణలో వారి అయ్య జాగీరా బుల్డోజర్ రాజ్ నడిపించేందుకు? అంటూ నిలదీశారు. సోషల్ మీడియాలో ఆయనను తిడుతున్న తిట్లు చూస్తుంటే మనిషి అనేటోడు ఎప్పుడో సచ్చిపోతుండే అన్నారు. నీ సొంత ఇళ్లు కూడా చెరువు కుంటలోనే ఉందని, దాన్ని కూలగొట్టే దమ్ముందా నీకు అని ప్రశ్నించారు. దుర్గం చెరువులో వాళ్ల అన్న గానీ ఇళ్లు కూడా కూలగొట్టరంట. వాళ్ల మంత్రులు, వాళ్ల ఎమ్మెల్యేలందరి ఇళ్లు హిమాయత్‌సాగర్ చుట్టు ఉన్నాయని, నీకు నిజాయితీ, చిత్తశుద్ధి ఉంటే ముందు వాళ్ల ఇళ్లు కూలగొట్టాలని డిమాండ్ చేశారు. పేదలు, మధ్య తరగతి వాళ్లకు ఇళ్లు అనేది ఒక ఎమోషన్ అని, అలాంటి ఇళ్లను కూలగొడితే వాళ్ల ఆశలను కూలగొట్టినట్లేనన్నారు. ప్రజలు సంఘటితంగా ఉంటేనే ఈ ప్రభుత్వంతో మనం కొట్లాడగలమని.. ఒక్కరికి సమస్య వచ్చిన సరే అందరూ రావాలన్నారు. 18వేల ఇళ్లు అంటున్నారని, ఏ ఒక్కరి ఇళ్లు కూడా కూల్చనివ్వమన్నారు. పేదల ఇళ్లు కూల్చి.. పెద్ద, పెద్ద మాల్స్ కడుతావా? ఏదైనా పనిచేసే ముందు ప్రభుత్వానికి ఆలోచన ఉండాలన్నారు. రూ.5 వేలు ఇస్తే మీరు మాట్లాడుతున్నారని అంటున్నారని, సిగ్గు లేకుండా ఓ మంత్రి ఇలాంటి ప్రకటనలు చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ వెనుక బడా బిల్డర్లు ఉన్నారని పిచ్చి ప్రకటనలు చేస్తున్నారని, మీలో ఎవరైనా డబ్బుల కోసం మాట్లాడుతున్నారా? అన్నారు. రేవంత్ రెడ్డి నువ్వు మగాడివైతే ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే భూ సేకరణ చట్టం తెచ్చిందని, మీకు చట్టాలు తెలియాలని, మా లీగల్ సెల్ తరపున మీకు అవగాహన కల్పిస్తామన్నారు. మెయిన్ స్ట్రీమ్ మీడియా కూడా ప్రజల ఆక్రందనలను చూపించాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. రేవంత్ రెడ్డి అన్నకు నాలుగు బెడ్ల రూమ్ ఇద్దామన్నారు. ఆయన ఇళ్లు మారతాడా చూద్దామని, ప్రజల శక్తి ముందు ఎవ్వరైనా తల వంచాల్సిందేనని, మీకోసం మేము బుల్డోజర్లకు అడ్డుగా నిలుస్తామన్నారు. అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్తామన్నారు. మీరు ఒక్క పైసా కూడా ఖర్చు చేయాల్సిన అవసరం లేదన్నారు.

# వరంగల్ డిక్లరేషన్ ఏమైంది?



శాసనసభ /హైదరాబాద్ : రాష్ట్రంలో అన్నదాతలను మోసగించడంలో నాడు కెసిఆర్, నే డు రేవంత్‌రెడ్డి ఒకరికి మించి ఒకరు పోటీపడుతున్నారని రాష్ట్ర బిజెపి నేతలు విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక దాదాపు వె య్యిమంది రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆరోపించారు. ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. రాష్ట్ర బిజెపి ఆధ్వర్యంలో సోమవారం ఇందిరాపార్కు వద్ద 24 గంటల పాటు జరిగే రైతు హామీల సాధన దీక్ష నిర్వహించా రు. బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి రే వంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ దీక్షను నిర్వహించ గా బిజెపి కర్ణాటక రాష్ట్ర సహ ఇన్‌చార్జి పొంగులేటి సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఎంపీలు ఈటల రాజేందర్, డీకే. అరుణ, రఘునందన్ రావు,ధర్మపురి అర్వింద్, గోడెం నగేష్, కొం డా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, రామారావు పటేల్, ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, పాల్వాయి హరీష్ బాబు త దితరులు దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భం గా మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఆనాడు వరంగల్ డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ సమక్షం లో అధికారంలోకి రాగానే ప్రతీ సంవత్సరం దాదాపు రూ.81 వేల కోట్లు ఖర్చు చేస్తామని రే వంత్ ఇచ్చిన హామీలను మర్చిపోయారా? అని ప్రశ్నించారు. లేదా మర్చిపోయినట్లు నటిస్తున్నారా? లేదంటే మొత్తానికే గ జినీలా మారిపోయారా చెప్పాలని వ్యంగ్యాస్త్రాలను సంధించా రు. రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి, రెండవసారి రైతాంగాన్ని మోసం చేశారని తెలిపారు. చనిపోయిన రైతన్నల ఆత్మకు శాంతి చేకూరాలని బీజేపీ నేతలు వశాత్తు పంట నష్టం జరిగితే ఆదుకునే నాథుడే లేదని ఎద్దేవ చేశారు. కాం౹ ఏనాడు భూసార పరీక్షలు చేయలేదని చెప్పారు. తెలంగాణలో రైతుల సమస్యలు తీర్చడం బీజేపీకే సాధ్యమని అన్నారు.

# తహశీల్దార్ చెబితే..చార్మినార్‌నూ కూల్చేస్తారా?

శాసనసభ / హైదరాబాద్: వివాదాస్పదంగా మారిన హైడ్రా పై హైకో ర్టు సోమవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై కోర్టు తీవ్రంగా మండిపడింది. రాజకీయ నాయకులు చెప్పినా, ఎవరు చెప్పినా రూల్స్ పాటించాల్సిందేనని హైకోర్టు స్పష్టం చేసింది. చార్మినార్ ఎ మ్మార్వో చెబితే, హైకోర్టును కూడా కూల్చేస్తారా? అని కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కరుడుగట్టిన నేరస్థుడికి కూడా ఆఖరి కోరిక చెప్పుకునే అవకాశం ఉంటుంది, బాధితులకు ఆ అవకాశం కూడా ఇవ్వకుండా సెలవు ది నాలలో కూల్చివేతలు చేపట్టడం ఏమిటని హైకోర్టు నిలదీసింది. గుక్క తిప్పుకోకుండా హైకోర్టు అడిగిన ప్రశ్నలకు హైడ్రా కమిషనర్ రంగానాథ్ సమాధానం చెప్పబోగా, మేము అడిగిన దానికే సమాధానం ఇవ్వాలని మందలించింది.సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో జరిపిన కూల్చివేతలపై హైకోర్టు ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. ఈ మేరకు ఆ సంస్థ కమిషనర్ రంగనాథ్ వర్చువల్‌గా కోర్టుకు హాజరు కాగా అమీన్‌పూర్ తహసీల్దార్ నేరుగా హాజరయ్యారు. కోర్టులో విచారణ పెండింగ్‌లో ఉన్న భవనాన్ని ఎలా కూలుస్తారని తహసీల్దార్‌పై హైకోర్టు మండిపడింది. తహసీల్దార్ చెప్పిన సమాధానంపై సంతృప్తి చెందని హైకోర్టు ఆ తర్వాత 'హైడ్రా' కమిషనర్‌పై ప్రశ్నల వర్షం కురిపించింది. సెలవు దినాలలో కూల్చివేతలు జరపవద్దని గతంలో కోర్టు హెచ్చరించినా ఆ విషయాన్ని ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదని ప్రశ్నించింది. కేవలం వారంతం శని, ఆదివారాలు, సూర్యాస్తమయం తరువాతే కూల్చివేతలు ఎందుకు చేపడుతున్నారని కోర్టు ప్రశ్నించింది.సెలవు రోజుల్లో నోటీసులు ఇచ్చి ఆ మరసటి రోజుననే అత్యవసరంగా కూల్చివేయడానికి కారణం ఏంటని ప్రశ్నించింది. అసలు రూల్స్ గురించి తెలుసా అని హైడ్రా కమిషనర్‌ను కోర్టు నిలదీసింది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం కిష్టారెడ్డి గ్రామపంచాయతీ పరిధిలో ఒక హాస్పిటల్ భవనం కూల్చివేత కు ఇచ్చిన నోటిసును సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. కోర్టులో కేసు ఉన్నప్పటికీ పరిగణనలోకి తీసుకోకుండా కూడా అధికారులు అత్యుత్సాహంగా దూకుడుగా కూల్చివేతకు పాల్పడటాన్ని బాధితులు హైకోర్టు దృష్టికి తీసుకవచ్చారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు అమీన్‌పూర్ తహశీల్దార్, హైడ్రా కమిషనర్ హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ అంశంపై హైకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. కోర్టు ఆదేశాల మేరకు తహశీల్దార్ కోర్టుకు హాజరు కాగా, హైడ్రా కమిషనర్ వర్చువల్‌గా విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. రాజకీయ నేతలు చెప్పినా,



మరేవ్వరు చెప్పినా రూల్స్ ప్రకారమే నడుచుకోవాలని కోర్టు గుర్తు చేసింది.రాజకీయ నేతలను, పై అధికారులను సంతృప్తి పరిచేందుకు అత్యుత్సాహంతో పనిచేయొద్దని హైకోర్టు హితవు పలికింది. కరుడుగట్టిన నేరస్థుడిని ఉరితీసే ముందు కూడా చివరి కోరిక అడుగుతారని ఈ సందర్భంగా గుర్తుచేసింది. అలాంటిది కూల్చే ముందు యజమానికి చివరి అవకాశం ఏమైనా ఇచ్చారా? అంటూ ప్రశ్నించింది. ప్రభుత్వ ఉద్యోగులు అందరికీ ఆదివారం సెలవుదినం. అలాంటిది సెలవు దినాలలో మీరు ఎందుకు పనిచేస్తున్నారని కూడా రంగనాథ్‌ను హైకోర్టు ప్రశ్నించింది.. చట్టప్రకారం నడుచుకోకపోతే తర్వాత ఇబ్బంది పడాల్సి వస్తుందని తహసీల్దార్‌ను కోర్టు హెచ్చరించింది. రాజకీయ నేతలు చెప్పారనో, పై అధికారులు ఆదేశించారనో అత్యుత్సాహంతో పనిచేస్తే ఆ తర్వాత ఇబ్బంది పడతారంటూ అధికారులను హెచ్చరించింది. హైడ్రా కేవలం కూల్చివేతలపైనే దృష్టి పెడుతున్నట్లు హైకోర్టు భావిస్తుందన్నారు. అక్రమ కట్టడాలు కడుతుంటే నిలుపుదల చేయాలని.. లేదా సీజ్ చేయాలని..కానీ నిబంధనలు ఉల్లగించి ఆదివారం కూల్చడం ఏంటి అని ప్రశ్నించింది. "ఆక్రమణలకు అడ్డుకట్టవేసేందుకు హైడ్రా ఏర్పాటు చేయడాన్ని మేము కూడా అభినందించాం..కానీ హైడ్రా వ్యవహరిస్తున్న తీరు బాగులేదు" అని హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది.'ఆక్రమణల తొలగింపు ఒక్కటే హైడ్రా డ్యూటీ కాదు...హైడ్రాకు ఉన్న విధుల్లో ఆక్రమణల తొలగింపు కూడా ఒకటని, కేవలం ఇదొక్కటే హైడ్రా డ్యూటీ కాదని హైకోర్టు గుర్తు చేసింది. అసలు హైడ్రా కున్న చట్టబద్ధతపై కూడా హైకోర్టు నిలదీసింది. నిబంధనలు పాటించకుంటే హైడ్రా ఏర్పాటు పై స్టే ఇవ్వాల్సి వస్తుందని కోర్టు హెచ్చరించింది. చట్టప్రకారం రిజిస్ట్రేషన్ పూర్తిచేసి, స్థానిక సంస్థల అనుమతి తీసుకున్నాకే ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారని కోర్టు గుర్తు చేసింది. అయితే, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపంతో సామాన్యులు నష్టపోవాల్సి వస్తోందని వ్యాఖ్యానించింది. ఒక్కరోజులో హైదరాబాద్‌ను మార్చాలనుకోవడం సరికాదని, ఎఫ్‌టిఎల్ నిర్ధారించకుండా అక్రమాలను ఎలా తేలుస్తారని నిలదీసింది. అనంతరం కేసు విచారణను ఈ అక్టోబర్ 15కు వాయిదా వేస్తూ అప్పటి వరకు యథాతథ స్థితిని కొనసాగించాలని హైకోర్టు ఆదేశించింది.

# కోల్‌కతా హత్య కేసులో సీబీఐ, బెంగాల్ సర్కార్‌పై సీరియస్..

పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో వైద్యురాలిపై హత్య, ఆర్థిక అవకతవకలపై సీబీఐ విచారణలో కీలకమైన ఆధారాలు బయటకు వచ్చాయని సుప్రీంకోర్టు తెలిపింది.ఈ కేసును ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జేబీ పార్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా బెంగాల్ సర్కార్ పై సీరియస్ అయింది. ఆసుపత్రిలో సీసీటీవీల ఏర్పాటు, మరుగుదొడ్లు, వైద్య సదుపాయాల దగ్గర ప్రత్యేక విశ్రాంతి గదుల నిర్మాణంలో ఆలస్యంపై మమతా బెనర్జీ ప్రభుత్వంపై మండిపడింది సుప్రీంకోర్టు. పనులు ఎందుకు ఆలస్యంగా కొనసాగుతున్నాయి.. మేం ఆగస్టు 9 నుంచి పర్యవేక్షిస్తున్నాం.. జరుగుతున్న పనిని అక్టోబర్ 15 లోపు పూర్తి చేయాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది.అలాగే, ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ ఆర్థిక అవకతవకల కేసు కోల్‌కతా కోర్టులో విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) తీరుపై ఈరోజు న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ కేసులో పోలీసు ఇన్‌స్పెక్టర్ అభిజిత్ మోండల్, ఆర్‌జీ కర్ ఆసుపత్రి మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌ల దగ్గర నుంచి మరింత సమాచారం సేకరించేందుకు మరింత కస్టడీని కస్టడీని పొడిగించాలని కోరింది. అలాగే, తాలా పోలీస్ స్టేషన్ నుంచి సీసీటీవీ ఫుటేజీతో సహా డీవీఆర్లు, హార్డ్ డిస్కులు, మొబైల్ ఫోన్‌ల నుంచి సేకరించిన డేటాలో కీలకమైన వాస్తవాలను వెలికితీసినట్లు సీబీఐ పేర్కొనింది.ఇక, అభిజిత్ మోండల్ తరపు న్యాయవాది వాదిస్తూ.. రోజుల తరబడి జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నా.. ఇప్పటి వరకు ఎలాంటి ఆధారాలను సేకరించలేదని పేర్కొన్నారు. సీబీఐ వద్ద డేటా ఉంటే మళ్లీ కస్టడీ ఎందుకు అని అడిగారు. అలాగే, సందీప్ ఘోష్ తరపు న్యాయవాది వాదిస్తూ.. నా క్లైంట్ ఆర్‌జీ కర్ ఆసుపత్రి ప్రిన్సిపాల్.. తాలా పోలీస్ స్టేషన్‌కి కాదు అన్నారు. సందీప్ ఘోష్ బెయిల్‌ను జాప్యం చేసేందుకే సీబీఐ కస్టడీని కోరుతుందని డిఫెన్స్ ఆందోళన వ్యక్తం చేసింది. సీబీఐ కస్టడీలో ఐదు రోజులు ఉన్నప్పటికీ.. వారు ఒక్కసారి కూడా నా క్లయింట్‌ను ప్రశ్నించలేదని సందీప్ ఘోష్ లాయర్ పేర్కొన్నారు. దీంతో సందీప్ ఘోష్, అభిజిత్ మండల్ కస్టడీని పొడిగించాలన్న సీబీఐ అభ్యర్థనను తిరస్కరించిన న్యాయస్థానం.. నిందితులిద్దరినీ మరో నాలుగు రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీలో ఉంచాలని ఆదేశించింది. తదుపరి విచారణ అక్టోబర్ 4వ తేదీకి వాయిదా వేసింది.

# పోలీసు ఉన్నతాధికారులతో సీఎం కీలక సమీక్ష.. ఆ కేసుల్లో దర్యాప్తుపై ఆరా..

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొన్ని కీల కేసులపై దర్యాప్తు చేపట్టింది.. అయితే, ఆ దర్యాప్తులో ఇప్పటి వరకు సాధించిన పురోగతి ఏంటి?అంటూ ఆరా తీశారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ఇవాళ పోలీసు శాఖ ఉన్నతాధికారులతో కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశానికి డీజీపీ సీఎస్ సహా వివిధ దర్యాప్తు సంస్థల అధినేతలతో సమీక్ష నిర్వహించారు సీఎం.. ఈ సమీక్షలో హెూం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్, విజిలెన్స్ చీఫ్ హరీష్ కుమార్ గుప్త పాల్గొన్నారు..ఇక, మద్యం, గనులు, ఫైబర్ నెట్, భూ కబ్జాలు, మదనపల్లె ఫైల్స్ వంటి వాటిల్లో దర్యాప్తు పురోగతిపై చర్చించారు సీఎం చంద్రబాబు.. ఇప్పటికే ఏపీఎండీసీ మాజీ ఎండీ వెంకట్రామిరెడ్డిని అరెస్ట్ చేశామని సీఐడీ అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు.. మరోవైపు.. మద్యం, ఫైబర్ నెట్ భూ కబ్జాల కేసుల్లో దర్యాప్తు ఎంత వరకు వచ్చిందని ఆరా తీశారు సీఎం చంద్రబాబు. ఏపీ బెవరేజెస్ మాజీ ఎండీ వాసుదేవ రెడ్డి అవినీతి వ్యవహారంపై విచారణపై సమీక్షలో ప్రస్తావించారు.. మదనపల్లెలో తగులబడిన ఫైళ్లు ఘటన దర్యాప్తు ఎంత వరకు వచ్చిందని ప్రశ్నించారు.. దర్యాప్తు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం చంద్రబాబు.. మరోవైపు.. దర్యాప్తు సంస్థల అధినేతలతో సీఎం చంద్రబాబు సమావేశం కొనసాగుతోంది..

# తెలంగాణలో మళ్లీ వర్షాలు.. ఈ జిల్లాలకు హెచ్చరికలు



శాసనసభ / హైదరాబాద్: తెలంగాణలో ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయి. ఆశించిన దానికంటే ఎక్కువగానే వర్షపాతం నమోదైంది. ఈ నెల మ్మొదట్లో కురిసిన భారీ వర్షాలు, వరదలు రాష్ట్రాన్ని అతాలకుతలం చేశాయి.ఆ తర్వాత కాస్త బ్రేక్ ఇచ్చిన వరుణుడు.. గత వారం రోజులుగా మళ్లీ పలకరిస్తున్నాడు. తాజాగా రాష్ట్రానికి మరోసారి వర్షం హెచ్చరికలు జారీ అయ్యాయి. తెలంగాణలో మరో రెండ్రోజుల పాటు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.

## దసరా లోపు 11 వేల మందికి ఉపాధ్యాయ నియామక పత్రాలు అందిస్తాం: రేవంత్ రెడ్డి

నాణ్యమైన విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకు రావాలనే ఆలోచన గత ప్రభుత్వానికి లేదన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉపాధ్యాయ నియామక ప్రక్రియను ప్రారంభించామన్నారు.తమ ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. తక్కువ సమయంలోని డీఎస్సీ ఫలితాలు ఇచ్చామని, పరీక్షల నిర్వహణ నుంచి నియామకాల వరకు... 65 రోజుల్లో 11 వేలకు పైగా పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. పేదలకు కూడా విద్యను అందుబాటులోకి తీసుకురావాలనేది తమ ప్రభుత్వం ధ్యేయమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 30 రోజుల్లో 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించామని వెల్లడించారు. త్వరలో గ్రూప్ 1 పరీక్షల ఫలితాలను విడుదల చేస్తామన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించే లక్ష్యంలో భాగంగా మొదటి ఏడాదే 60,000 ఖాళీలను భర్తీ చేస్తున్నట్లు చెప్పారు. 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ పరీక్ష నిర్వహించగా 2.45 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. దరఖాస్తుదారుల్లో 87.61 శాతం మంది పరీక్షలకు హాజరయ్యారు. సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులకు (6,508 పోస్టులు) గరిష్ఠంగా 88,000 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 2,629 మంది స్కూల్ అసిస్టెంట్లు, 727 మంది భాషా పండితులు, 182 మంది ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, 220 మంది స్కూల్ అసిస్టెంట్లు, 796 మంది సెకండరీ గ్రేడ్ టీచర్ నియామకాల కోసం పరీక్ష నిర్వహించారు.

## పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై నెతన్యాహుతో మాట్లాడాను

ఏకకాలంలో పలు మిలిటెంట్ సంస్థలతో ఇజ్రాయెల్ పోరాటం సాగిస్తున్న సంగతి తెలిసిందే. లెబనాన్ అతివాద గ్రూపు హెజ్బొల్లా నాయకత్వాన్ని తుదముట్టించిన ఇజ్రాయెల్... తాజాగా యెమెన్ మిలిటెంట్ సంస్థ హౌతీపైనా విరుచుకుపడుతోంది. ఈ నేపథ్యంలో, భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ఈ విషయాన్ని మోదీ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై చర్చించారు. శాంతి స్థాపన, స్థిరత్వం నెలకొల్పే చర్యలకు మద్దతు ఇవ్వాలనేది తమ వైఖరిని, అందుకు తాము ఎప్పటికీ కట్టుబడి ఉంటామని మోదీ స్పష్టం చేశారు. ప్రపంచంలో ఉగ్రవాదానికి తావులేదని అన్నారు. ఉద్రిక్తతలు మరింత విస్తరించకుండా చూడాల్సిన అవసరం ఉందని, బందీలను విడిచిపెట్టడం అనేది ముఖ్యమైన అంశమని మోదీ అభిప్రాయపడ్డారు.

## మొదట హైడ్రా కార్యాలయాన్ని కూల్చాలి: కేటీఆర్

రేవంత్ రెడ్డి గారూ, హైడ్రా పేరుతో కూల్చాల్సిన పరిస్థితి వస్తే మొదట కూల్చాల్సింది హైడ్రా కమిషనర్ కార్యాలయాన్ని అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నాలాల మీద ఉన్న నిర్మాణాలను కూల్చాలని చెబుతున్నారని, అదే నిజమైతే హైడ్రా కమిషనర్ కూర్చున్న బుద్ధ భవన్ నాలా పైనే ఉందన్నారు. హుస్సేన్ సాగర్ పక్కనే ఉన్న ఈ భవనంలో ఎలక్షన్ కమిషనరేట్, హైడ్రా కమిషనరేట్, మహిళా కమిషనరేట్... ఇలా ఎన్నో ఉన్నాయన్నారు.ఆ తర్వాత నాలా పైన ఉన్న జీహెచ్ఎంసీ ఆఫీసును కూల్చేయాలన్నారు. అన్ని నిర్మాణాలకు అనుమతి ఇచ్చే జీహెచ్ఎంసీ భవనం కూడా నాలా పైనే ఉందన్నారు. అసలు 60 ఏళ్లుగా పాలించిన కాంగ్రెస్ చెరువులను ఎందుకు గుర్తించలేదో చెప్పాలన్నారు. ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలకు అనుమతి ఇచ్చిన వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. పేదల ఇళ్లు కూల్చుతామని ముందే చెబితే ప్రజలు ఒక్కరు కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఉండేవారు కాదన్నారు.రేవంత్ రెడ్డి లక్కీ డ్రాలో వచ్చినట్లు ప్రజలు హఠాత్తుగా రాలేదురేవంత్ రెడ్డి గారూ, నీవేదో లక్కీ డ్రాలో వచ్చినట్లుగా ప్రజలు కూడా అదే విధంగా మూసీ పరివాహక ప్రాంతంలోకి హఠాత్తుగా వచ్చారని భావించవద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వారు అక్కడే దశాబ్దాలుగా ఉంటున్నారని గుర్తించాలన్నారు.తాము అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే హామీలను అన్నింటినీ నెరవేరుస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 300 రోజులు దాటినా అమలు చేయలేకపోయిందని విమర్శించారు. రైతు బంధు, రైతు బీమా, తులం బంగారం, మహిళలకు రూ.2,500 సహా 420 హామీలను ఇప్పటికీ కాంగ్రెస్ నెరవేర్చలేకపోయిందన్నారు.ఇప్పుడు హైడ్రా ఎన్నో నిర్మాణాలను కూల్చివేస్తోందని, కానీ చాలా నిర్మాణాలు కాంగ్రెస్ హయాంలోనే జరిగాయన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో దశాబ్దాలుగా ఉంటున్న 25 వేల కుటుంబాలను రోడ్డు మీద పడవేస్తానంటే ఎలా? అని మండిపడధ ఎలా ఉంటుందో రేవంత్ రెడ్డికి తెలియకపోవచ్చు.. కానీ మా కుటుంబానికి తెలుసునని కేటీఆర్ అన్నారు. నిర్వాసితులుగా మారితే... ఆ ఊరితో, ఆ ఇంటితో అల్లుకున్న జ్ఞాపకాలు మరిచిపోలేమన్నారు.రిటర్న్ గురించి ప్రశ్నించిన కేటీఆర్కా ళేశ్వరం ప్రాజెక్టు కడితే 'రిటర్న్ ఆన్ ఇన్వెస్ట్‌మెంట్' ఎంత అని కాంగ్రెస్ ప్రశ్నించిందని, మరి మూసీ ప్రాజెక్టు వల్ల ఎంత వస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల రైతులకు ప్రయోజనం జరిగిందని, లక్షల ఎకరాలకు సాగునీరు అందిందన్నారు. మూసీ ప్రాజెక్టు కోసం లక్షా యాభై వేల కోట్ల రూపాయలు ఎందుకు కేటాయిస్తున్నారని ప్రశ్నించారు. 2,400 కిలోమీటర్ల పొడువు ఉన్న గంగానది కోసం రూ.40 వేల కోట్లు కేటాయిస్తే, మూసీ నదికి రూ.1.50 లక్షల కోట్ల కేటాయించడం ఏమిటో చెప్పాలన్నారు. ఇది భారీ కుంభకోణం కాదా? అని నిలదీశారు. ఎవరి కమీషన్ల కోసం మూసీ సుందరీకరణ అంటున్నారో చెప్పాలన్నారు.

## ఎక్కువశాతం చెరువులను కబ్జా చేసింది బీఆర్ఎస్ నేతలే : పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నల్ల చట్టాలు తీసుకొచ్చి ఎంత మంది రైతులను పొట్టన పెట్టుకుందో అందరికీ తెలుసని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు గురించి ఎంపీ అర్వింద్ మాట్లాడాలని డిమాండ్ చేశారు.మూసీ ప్రక్షాళనతో కోట్లాది పెట్టుబడులు : హైడ్రా టార్గెట్ భూ బకాసురులు మాత్రమేనన్న మహేశ్‌కుమార్ గౌడ్, దోషుల ఎంతటివారైనా వదిలిపెట్టేది లేదని తేల్చిచెప్పారు. పేదలు నష్టపోతే నష్టపరిహారం ఇస్తామన్న ఆయన, మూసీ పరిసర ప్రాంతాల్లో ఒక్క గుడిసె కూడా తొలగించలేదని తెలిపారు. మూసీ ప్రక్షాళన జరగకపోతే రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు కూడా ప్రమాదం ఉందని, సోషల్ మీడియాలో పెయిడ్ ఆర్టిస్టుల ద్వారా విష ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తప్పుడు వార్తలతో విష ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.హైదరాబాద్ పర్యావరణం గురించి పెట్టుబడి దారులు అడుగుతున్నారని, మూసీ ప్రక్షాళనతోనేచంటూ ధ్వజమెత్తారు."కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం ప్రతీ పేదవాడిని అన్ని రకాల ఆదుకోవడమే. ఎక్కడ కూడా 1% పేదవాళ్లకు అన్యాయం జరిగినా కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉంటుంది. అవసరం మేరకు ఆదుకుంటుంది. మూసీ నదిని ప్రక్షాళన చేసుకున్న తర్వాత పెట్టుబడులు రావని విపక్షాలు గ్లోబల్స్ ప్రచారం చేస్తూ విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారే తప్ప, అసలు పెట్టుబడులు రావాలంటేనే హైదరాబాద్ పర్యావరణ పరిస్థితి ఏంటని అడుగుతున్నారన్న విషయం తెలుసుకోవాలి."

శాసనసభ

మంగళవారం 01 అక్టోబర్ - 2024

# దేవుళ్లనైనా రాజకీయాలకు దూరం పెట్టండి



**శాసనసభ / న్యూఢిల్లీ :** పూర్తి ఆధారాలు లేకుండా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్ర సాదంలో జంతువుల కొవ్వు కలిపిన కల్తీ నె య్యిని ఉపయోగించారంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు బ హిరంగ ఆరోపణలు ఎలా చేస్తారని సుప్రీంకో ర్టు సోమవారం ప్రశ్నించింది. ఈ ఆరోపణలపై మీరే దర్యాప్తునకు ఆదేశించిన తర్వాత మీడియా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఏ మిటని ప్రశ్నించిన సుప్రీంకోర్టు దేవుళ్లను రా జకీయాల నుంచి దూరంగా ఉంచాలంటూ సూచించింది. తిరుమల ఆలయంలోని లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి ఉపయోగించారన్న ఆరోపణలకు సంబంధించి దాఖలైన పలు పి టిషన్లపై సోమవారం జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ కెవి విశ్వనాథ్‌న్‌తో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. విచారణ సందర్భంగా ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నా యుడు తీ రును ధర్మాసనం తప్పుపట్టింది. రాజ్యాంగపరమైన పదవులను నిర్వహించే వ్యక్తులపై మతాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచాల్సిన బాధ్యత ఉంటుందని ధర్మాసనం పేర్కొంది.కేసు నమోదు లేదా ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఏర్పాటు కావడానికి ముందుగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకుడు ఈ వివాదంపై మాట్లాడారని ధర్మాసనం గుర్తు చేసింది. సెప్టెంబర్ 18న ముఖ్యమంత్రి ప్రకటన చేశారని, సెప్టెంబర్ 25న ఎఫ్ఐఆర్ నమోదు అయిందని, సెప్టెంబర్ 26న సిట్ ఏర్పాటు జరిగిందని ధర్మాసనం వివరించింది. భక్తుల మనోభావాలను ప్రభావితం చేసే విధంగా అటువంటి ప్రకటన చేయవచ్చా అని ప్రశ్నించిన ధర్మాసనం దర్యాప్తునకు ఆదేశించిన తర్వాత ఉన్నతమైన రాజ్యాంగ పదవుల్లో ఉన్న వ్యక్తులు ఆ విధమైన సమాచారాన్ని ప్రజలకు బహిర్గత పరచడం సమంజసం కాదని తాము ప్రాథమికంగా అభిప్రాయపడుతున్నట్లు పేర్కొంది.ట్ ఏర్పాటుకు ఆదేశించిన మీరు మీడియా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఏమిటని ముఖ్యమంత్రిని ధర్మాసనం ప్రశ్నించింది. మీరు ఇటువంటి కేసుల పైనే హాజరవుతున్నారని, ఇది రెండవసారని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గికి ధర్మాసనం తెలిపింది. ఇవి నిజాయితీతో కూడిన పిటిషన్లు కాదని రోహత్గి ఈ సందర్భంగా వాదించారు. ప్రస్తుత ప్రభుత్వంపై దాడి చేసేందుకు గత పాలకులు చేస్తున్న ప్రయత్నంగా ఆయన అభివర్ణించారు. కల్తీ నెయ్యి సరఫరాకు సంబంధించి వారికి సంబంధించిన సరఫరాదారులకు తిరుమల తిరుపతి దేవస్థానం(టిటిడి) నోటీసులు జారీచేసిందని ఆయన తెలిపారు. తిరుమల శ్రీవారి లూడ్డ ప్రసాదంలో కల్తీ నెయ్యి ఉపయోగించారని నిర్ధారించేందుకు మీ వద్ద ఉన్న ఆధారాలు ఏమిటని ధర్మాసనం ప్రశ్నించగా టిటిడి తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా దీనిపై దర్యాప్తు జరుగుతోందని తెలిపారు. మరి అలాంటప్పుడు మీడియా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఏమిటి? భక్తుల మనోభావాలను గౌరవించాల్సిన అవసరం మీకు ఉంది అంటూ జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు.లడ్డూల తయారీకి కల్తీ నెయ్యిని ఉపయోగించారన రుజువుచేసే నివేదిక ఏదీ లేదని ధర్మాసనం తెలిపింది. లడ్డూలు రుచికరంగా లేవని భక్తులు ఫిర్యాదు చేశారని లూథ్రా కోర్టు దృష్టికి తీసుకురాగా రుచిగా లేని లడ్డూలను లేబ్‌కు పంపించారా అని ధర్మాసనం ప్రశ్నించింది. సాధారణంగా ఇటువంటి విషయాలలో రెండవ అభిప్రాయం కోరతామని, కాని కల్తీ అని చెబుతున్న నెయ్యిని లడ్డూల తయారీలో ఉపయోగించారని చెప్పేందుకు ఇక్కడ అధారాలు ఏవీ లేవని జస్టిస్ విశ్వనాథన్ అన్నారు. ఈ వివాదంపై కేంద్ర దర్యాప్తు సంస్థతో దర్యాప్తు జరిపించే విషయమై కేంద్ర ప్రభుత్వం నుంచి ఆదేశాలు కోరవలసిందిగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ఆదేశించిన ధర్మాసనం కేసు తదుపరి విచారణను అక్టోబర్ 3వ తేదీకి(గురువారం) వాయిదా వేసింది. బిజెపి నాయకుడు డాక్టర్ సుబ్రమణియన్ స్వామి, రాజ్యసభ సభ్యుడు, టిటిడి మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, చరిత్కారుడు విక్రమ్ సంపత్, ఆధ్యాత్మిక ప్రవచనకర్త దుష్యంత్ శ్రీధర్ దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది.టిడిపి తరపు లాయర్లపై ప్రశ్నల వర్షం తిరుమల లడ్డూ కల్తీ విషయంపై సుప్రీంకోర్టులో సోమవారం హాట్ హాట్‌గా విచారణ సాగింది. 'మీ వద్ద ఆధారాలున్నాయా? నెయ్యిని రిజెక్ట్ చేశారని ఇఒ చెప్పారు కదా? నెయ్యి రిజెక్ట్ చేశాక వాడే పరిస్థితి ఉండదు కదా? ఇదంతా పబ్లిక్ డొమైన్‌లో ఉంది కదా? జులైలో రిపోర్ట్ వస్తే.. సెప్టెంబర్‌లో చెప్పారెందుకు? ఎన్‌డిడిబి మాత్రమే ఎందుకు? మైసూర్ లేదంటే ఘజియాబాద్ ల్యాబ్‌ల నుంచి సెకండ్ ఒపినీయన్ ఎందుకు తీసుకోలేదు? కల్తీ నెయ్యిని లడ్డూలో వాడినట్లు ఆధారాల్లేవు. లడ్డూ కల్తీ జరిగిందని తేల్చేందుకు శాంపిల్‌ను ల్యాబ్‌కు పంపించారా?' అని టిటిడి లాయర్ సిద్ధార్థ లూథ్రాను 'సుప్రీం' ప్రశ్నించింది. 'నెయ్యి కల్తీ జరిగినట్లు సాక్ష్యం ఉందా? ఉంటే చూపించండి, ఇతర సప్లయర్ల నుంచి శాంపిల్స్ ఎందుకు తీసుకోలేదు?, ఎన్‌డిడిబి మాత్రమే ఎందుకు? కల్తీ జరిగినట్లు ఆరోపించిన లడ్డూలను పరీక్షించారా? లడ్డూలను ముందుగానే ఎందుకు పరీక్షకు పంపలేదు?, కల్తీ జరిగినప్పుడు ఎందుకు బహిరంగ ప్రకటన చేశారు? లడ్డూ అంశంపై విచారణకు సిట్ వేశారు? ఇది దర్యాప్తునకు సరిపోతుందా? మీ అభిప్రాయం చెప్పండని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ధర్మాసనం అడిగింది. ధర్మాసనం అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం తరపు న్యాయవాది సరైన సమా ధానం చెప్పలేకపోయారు.చంద్రబాబు ఆరోపణలపై నిగ్గు తేల్చేందుకు 'సుప్రీం' పర్యవేక్షణలో కమిటీ ఏర్పాటు చేయాలి.కాగా, తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు కలిపారన్న సిఎం చంద్రబాబు ఆరోపణలపై వాస్తవాలు నిగ్గు తేల్చేందుకు సుప్రీంకోర్టు పర్యవేక్షణలో కమిటీ ఏర్పాటు చేయాలని బిజెపి సీనియర్ నేత సుబ్రహ్మణ్యస్వామి, ఎంపి వైవి సుబ్బారెడ్డి సహా పలువురు పిటిషన్లు వేశారు. సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి నేతృత్వంలో స్వతంత్ర దర్యాప్తు జరపాలని ఎంపి వైవి సుబ్బారెడ్డి అభ్యర్థించారు. ఎన్‌డిడిబి ల్యాబ్ నివేదికపై ఫోరెన్సిక్ ఆడిట్ జరపాలని విన్నవించారు. ఈ కేసులో సుబ్రమణియన్ స్వామి వాదనలు వినిపించారు. తిరస్కరించిన నెయ్యిని వాడినప్పుడు లడ్డూ అపవిత్రత ఎందుకైంది, ల్యాబ్ రిపోర్టు తయారీ వెనుక రాజకీయ దురుద్దేశాలు ఉన్నాయా? అనేది కూడా తేల్చాలని ఆయన తన పిటిషన్‌లో ప్రస్తావించారు.ఎపి సిఎం ప్రకటన విరుద్ధంగా ఉంది సుబ్రహ్మణ్యస్వామి తరుపు కూడా గట్టిగా వాదనలు వినిపించారు. కల్తీ జరిగినట్లు తేలిన నెయ్యిట్యాంకర్‌ని అనుమతించలేదని టిటిడి చెబుతోందని రాజశేఖరన్ అన్నారు. టిటిడి చెప్పినదానికి ఎపి సిఎం ప్రకటన విరుద్ధంగా ఉందన్నారు. ప్రాథమిక స్థాయిలో నాణ్యత పరీక్షలు పాస్ కాకపోతే ట్యాంకర్ లోపలికి వెళ్లదని టిటిడి చెబుతోందని తెలిపారు. శాంపిల్స్‌ని ఎక్కడనుంచి సేకరించారు, తిరస్కరించిన ట్యాంకర్ నుంచి శాంపిల్స్ సేకరించారా? అంటూ పేర్కొన్నారు. ఇందులో రాజకీయ జోక్యాన్ని అనుమతించవచ్చా?ఈ పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి.. కల్తీ నెయ్యి ఎన్నడూ వాడలేదని టిటిడి అధికారి చెప్పారంటూ రాజశేఖరన్ కోర్టుకు విన్నవించారు. టిటిడి అధికారి ఐఏఎస్సా?- అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ప్రసాదంపై అనుమానాలు ఉంటే దర్యాప్తు చేయాలి అంతేగానీ ఆధారాలు లేకుండా ప్రసాదం కలుషితమైందని ప్రకటించడం ఆందోళనకరంగా ఉందని, ఉన్నత పదవిలో ఉన్న వ్యక్తికి ఎలాంటి బాధ్యత ఉంటుంది? అంటూ పరోక్షంగా సీఎం చంద్రబాబును ఉద్దేశించి కోర్టు వ్యాఖ్యానించింది.

# ఆర్‌టిసిలో మరో 3035 పోస్టుల భర్తీ



**శాసనసభ / హైదరాబాద్:** తెలంగాణ లో తొలిసారిగా అందుబాటులోకి ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సు లు కరీంనగర్‌కు కేటాయించడం జరిగిందని రాష్ట్ర రవాణా, బీ సీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో ఆదివారం ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బ స్సుల ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. కార్యక్రమం అనంతరం కరీంనగర్-హైదరాబాద్ (జేబీఎస్) మార్గంలో తిరిగే 35 బస్సులను రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్ర భాకర్ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. అంతకు ముందు ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రవేశపెడుతున్న ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులను కరీంనగర్‌కు కేటాయించినందుకు ఆర్టీసీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రస్తుతం 35 బస్సులు అందుబాటులోకి వచ్చాయని, త్వరలోనే మరో 39 ఎలక్ట్రిక్ బస్సులను సంస్థ వాడకంలోకి తెస్తుందని తెలిపారు. కరీంనగర్‌తోపాటు నిజామాబాద్ కు 67, వరంగల్ 86, సూర్యాపేటకు 52, నల్లగొండకు 65, హైదరాబా ద్ కు74 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వస్తాయని వివరించారు. కాలుష్యరహిత సమాజం కోసం హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల నేపథ్యంలో దశలవారీగా 2400 బస్సులను కొనుగోలు చేసేందుకు సంస్థ కసరత్తు చేస్తోందన్నారు. మహాలక్ష్మి పథకం వల్ల బస్సులకు విపరీతంగా డిమాండ్ పెరిగిందని అన్నారు.రద్దీకి అ నుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్స్ ద్వారా కొత్త బస్సుల కొనుగోలుకు టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం ప్లాన్ చేస్తోందని చెప్పారు. కొత్త బస్సులకు సరిపడా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామని, ఇప్పటికే 3035 పోస్టుల నియామక ప్రకియ కొనసాగుతోందని తెలిపారు. మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఆ మేరకు మెప్మాతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. 2013 బాండ్లకు సంబంధించిన డబ్బును కండక్టర్లు, డ్రైవర్లకు సంస్థ చెల్లిం చిందని, మిగిలిన బకాయిలను దసరాలోగా మిగతా ఉద్యోగుల ఖాతాలో జమచేస్తామని చెప్పారు. ఆర్టీసీ ఉద్యోగుల విషయంలో సంస్థ కు రాష్ట్ర ప్ర భు త్వం పూర్తి సహాయసహకారాలు అందిస్తోందని స్పష్టం చేశారు.సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతిని కలిగిస్తాయి: టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అత్యాధు నిక హంగులతో అందుబాటులోకి తీసుకువస్తోన్న ఈ బస్సులు.. ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతిని క లిగిస్తాయని టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. వచ్చే ఏడాది మార్చి చివరి నాటికి జిల్లాల్లో 500 ఎలక్ట్రిక్ బస్సుల ను సంస్థ అం దుబాటులోకి తీసుకువస్తోందని తెలిపారు. రా బో యే కాలంలో హైదరాబాద్ తో సహా అన్ని జిల్లాల్లోనూ ఎలక్ట్రిక్ బస్సులను నడిపేలా యాజమాన్యం కసరత్తు చేస్తోందని చెప్పా రు. ఈ ఎలక్ట్రిక్ బస్సులు నాన్ స్టాప్ గా నడుస్తాయని, తక్కువ సమయంలోనే కరీంనగర్ నుం చి హైదరాబాద్ కు చేరుకోవచ్చని అన్నారు.ఈ బస్సులను త్వరగా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేసిన్, జేబీఎం ప్రతినిధి చందన్ మిశ్రా, తదితరులు పాల్గొన్నారు.కొత్త బస్సులో ప్రయాణం టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, సంజయ్ కుమార్, కరీంనగర్ మేయర్ సునిల్ రావు, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, మునిసిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి ఆయన కొత్త బస్సులో ప్రయాణించారు. బస్సులోనే కరీంనగర్-2 డిపోకు చేరుకొని అక్కడ ఎలక్ట్రిక్ బస్సుల కోసం ఏర్పాటు చేసిన చార్జింగ్ స్టేషన్ ను పరిశీలించారు.ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సుల ప్రత్యేకతలివే!12 మీటర్ల పొడవు గల ఈ ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులు హైటె క్ హంగులతో అందుబాటులోకి వస్తున్నాయి. ఈ బస్సుల్లో ప్ర యాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలను అందించే విధంగా అన్ని సౌకర్యాలను కల్పించారు. 41 సీట్ల సామర్థ్యం గల ఈ బస్సుల్లో మొబైల్ చార్జింగ్ సౌకర్యం ఉంది. బస్సులో లోపల 4 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వాటికి ఒక నెల రికార్డింగ్ బ్యాకప్ ఉంది. బస్సు రివర్స్ చేసేందుకు వీలుగా రివర్స్ పార్కిం గ్ అసిస్టెన్స్ కెమెరా కూడా ఉంటుంది. గమ్యస్థానాల వివరాలు కోసం బస్సులో ఎల్ఈడీ బోర్డులను ఏర్పాటు చేశారు. అగ్నిప్రమాదాలను ముందుగానే గుర్తించి నివారించేందుకు ఫైర్ డిటెక్ష న్ సప్రెషన్ సిస్టం(ఎఫ్డీఎస్-ఎస్)ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బస్సులకు ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 300 కి.మీదూరం వరకు ప్రయాణించవచ్చు. ఫుల్ చార్జింగ్‌కు రెండున్నర గంటల సమ యం పడుతుంది. ప్రయాణికుల భద్రత దృష్ట్యా వెహికిల్ ట్రాకిం గ్ సిస్టంతో పాటు పానిక్ బటన్ సదుపాయం ఈ బస్సుల్లో ఉంది.

# రుణమాఫీ పూర్తయ్యేదాకా వదలం..

**శాసనసభ / హైదరాబాద్:** ఎన్నికల సమయంలో రైతాంగానికి ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసేదాకా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడతామని బీజేపీ తేల్చిచెప్పింది. ముఖ్యంగా రూ.2లక్షల రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేసేవరకూ వదలిపెట్టబోమని హెచ్చరించింది. బీఆర్‌ఎసలాగే మోసం చేస్తూ ఉంటే చూస్తూ ఊరుకోబోమని కుండబద్దలు కొట్టింది. లక్షలాది మంది రైతాంగానికి అండగా ఉంటామని ప్రకటించింది. రూ.2 లక్షల రుణమాఫీకి ఆంక్షలెందుకు విధించారని నిలదీసింది. రైతుల ఓట్లతోనే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. వారినే దారుణంగా మోసం చేస్తోందని మండిపడింది. ఇప్పటి వరకు ఎంత మంది రైతులకు రుణమాఫీ చేశారో అధికారిక ప్రకటన విడుదల చేయాలని బీజేపీ డిమాండ్ చేసింది.కాంగ్రెసకు హైదరాబాద్ నగరంలో ఓట్లు రాలేదని.. అందుకే ఇక్కడ పేదల ఇళ్లను కూల్చుతోందని ధ్వజమెత్తింది. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేయాలని, రూ.15 వేల రైతు భరోసా వెంటనే అందించాలని, రైతు కూలీల ఖాతాల్లో



రూ. 12 వేలు జమచేయాలని డిమాండ్ చేస్తూ బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు సోమవారం ఇందిరాపార్కు సమీపంలోని ధర్నా చౌక్‌లో రైతు హామీల సాధన దీక్ష చేపట్టారు. ఈ ఆందోళన మంగళవారం ఉదయం 11 గంటల వరకు కొనసాగనుంది. ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. 'రేవంత్‌రెడ్డి.. గజినీ అయ్యావా..? రైతులకు ఇచ్చిన హామీలు మరచిపోయావా..? మరచిపోయినట్లు నటిస్తున్నావా..? రైతుల కోసం ఏటా రూ.80 వేల కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించింది వాస్తవం కాదా..? 70 లక్షల మంది రైతులకు రుణమాఫీ కోసం రూ.40వేల కోట్లు అవసరమని మీరే ప్రకటించి.. తీరా రూ.17వేల కోట్లు మాత్రమే విడుదల చేసింది నిజం కాదా..?" అని నిలదీశారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు వెయ్యి మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామంటేనే రేవంత్‌కు రైతులు ఓట్లేశారని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గతంలో కేసీఆర్ కూడా అలవికాని హామీలివ్వడం ద్వారా అడ్రస్ లేకుండా పోయారని తెలిపారు. కేసీఆర్‌కు అధికారం నెత్తికెక్కడానికి ఆరోసం చేసిందో.. పది నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అంత మోసం చేసిందని ఎంపీ రఘునందన్‌విమర్శించారు. అధికారంలోకి వస్తే కేసీఆర్ అవినీతిపై హైకోర్టు సిటింగ్ జడ్జి చేత విచారణ జరిపిస్తామని నాడు ప్రకటించిన మీకు.. ఇప్పుడు సిటింగ్ జడ్జి దొరకడం లేదా? అని సీఎం రేవంత్‌ను నిలదీశారు.

# పెండింగ్ ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.




**హైదరాబాద్, శాసన సభ ప్రతినిధి :** పెండింగ్ ఫీజ్ రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ, బీసీ ఫ్రంట్ చైర్మన్ మల్లేష్ యాదవ్, ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద సోమవారం చేపట్టిన మహా ధర్నాలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య తో పాటు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అల్లంపల్లి రామకోటి విద్యార్థి యువజన సంఘాల అధ్యక్షుడు అనంతల రామ్మూర్తి గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ వివిధ కాలేజీ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు స్కాలర్షిప్లు పెంచాలని లేనట్లయితే సచివాలయం ముట్టడి తో పాటు, రాష్ట్రాన్ని నిర్బంధిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుండా స్కాలర్షిప్ నిధులు పెంచకుండా మంత్రులు రాష్ట్రంలో తిరిగితే ఎక్కడికక్కడ అడ్డుకోవాలని విద్యార్థులకు ఆయన పిలుపునిచ్చారు.

# మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యత



**శాసనసభ / హైదరాబాద్:** మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం సంతోషంగా ఉంటాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మహిళల ఆరో గ్య సంరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పా రు. మహిళా సాధికారత కోసం రాష్ట్రప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తోందని వివరించారు. సుధారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన 'పింక్ పవర్ రన్ 2024' కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, వైద్య రంగ అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీటవేస్తోందని అన్నారు.బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు సుధారెడ్డి ఫౌండేషన్ ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించడం చాలా గొప్ప విషయమని ఆయన కొనియాడారు. మహిళల ఆరోగ్య సంరక్షణ, సంక్షేమం కోసం మరిన్ని హాస్పిటల్స్ నిర్మించడంతోపాటు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలను బలోపేతం చేస్తామని అన్నారు. మనమంతా కలిసి రాష్ట్ర మహిళలకు ఆరోగ్యకరమైన, మగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి పిఎసి చైర్మన్ అరికపు పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు : ఎం.ఇ.ఐ.ఎల్, సుధా రెడ్డి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 3,5,10కిలో మీటర్ల మారథాన్‌లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. బ్రెస్ట్ (రొమ్ము) క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈ రన్ నిర్వహించినట్లు ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభమైన మారథాన్ ఓల్డ్ ముంబయి జాతీయ రహదారి, ఐఎస్‌బీ రోడ్, టిఎన్‌ఓ కాలనీ మీదుగా కొనసాగి తిరిగి స్టేడియంకి చేరింది. ఈ కార్యక్రమంలో వందలాది మంది పిల్లల, పెద్దల వరకు అందరూ గులాబీ రంగు దుస్తుల్లో ముస్తాబై పక్షి రూపంలో భారీ మానవహారంగా ఏర్పడి గిన్నిస్ వరల్ రికార్డులో చేరేందుకు ప్రయత్నించారు. యువత ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొంది.

# కృష్ణాలో ప్రాజెక్టుల అనుమతుల కోసం డీపీఆర్‌లు



**శాసనసభ / హైదరాబాద్:** కృష్ణా బేసిన్ పరిధిలోని అన్ని ప్రాజెక్టుల సమగ్ర ప్రాజెక్టు నివేదికలు(డీపీఆర్‌లు) కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ)లో అనుమతుల కోసం దాఖలు చేసి, ట్రైబ్యునల్‌లో ఆయా ప్రాజెక్టుల నీటి కేటాయింపుల కోసం పట్టుబట్టాలని ప్రభుత్వం యోచిస్తోంది.కృష్ణా జలాల పంపిణీ కోసం జస్టిస్ బ్రిజేషకుమార్ ట్రైబ్యునల్ విచారణ జరుగుతుండటంతో రాష్ట్రంలో బేసిన్ పరిధిలో ఉన్న వివిధ ప్రాజెక్టుల డీపీఆర్‌లకు తుదిరూపు ఇచ్చి, సమర్పించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇప్పటికే కీలకమైన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం డీపీఆర్ సీడబ్ల్యూసీ పరిశీలనలో ఉంది.శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కెనాల్, డిండి ఎత్తిపోతల పథకం, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, భక్తరామదాసు ఎత్తిపోతల పథకం, తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం, నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం, కోయిల్‌సాగర్ ఎత్తిపోతల పథకం, జవహర్ నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం, ఎలిమినేటి మాధవరెడ్డి ఎత్తిపోతల పథకాల డీపీఆర్‌లకు తుది రూపు ఇచ్చి, అనుమతుల కో వీటికి గెజిట్ జారీ చేసిన ఆరు నెలల లోపు అనుమతులు తెచ్చుకోవాలని, లేనిపక్షంలో ఆయా ప్రాజెక్టులను పక్కన పెట్టాలని కేంద్రం నిర్దేశించిందిల్లో ఏటా సగటు నీటి లభ్యతపై సీడబ్ల్యూసీ నివేదిక ఇచ్చింది. గోదావరిలో ఏ86 నుంచి 2022-23 దాకా వరద ఆధారంగా ఏటా సగటున 3,048.37 టీఎంసీల నీటి లభ్యత ఉన్నట్లు సీడబ్ల్యూసీ గుర్తించింది.కృష్ణాలో 75 శాతం (ప్రతి నాలుగేళ్లలో కచ్చితంగా మూడేళ్ల పాటు వచ్చే వరద)ఆధారంగా బచావత్ ట్రైబ్యునల్ (కృష్ణా-1) 2130 టీఎంసీల లభ్యత ఉందని తేల్చితే.. బ్రిజేష ట్రైబ్యునల్ (కృష్ణా-2) 2173 టీఎంసీల లభ్యత ఉన్నట్లు గుర్తించింది. ఈ రెండు ట్రైబ్యునళ్లు తేల్చినదానికంటే ఏటా 875 టీఎంసీల లభ్యత అధికంగా ఉన్నట్లు సీడబ్ల్యూసీ లెక్కలు చెబుతున్నాయి. అయితే 50ఏళ్లు లేదా వందేళ్ల ప్రవాహాల ఆధారంగా లెక్కలు తీస్తేనే కచ్చితమైన వివరాలు వస్తాయని అధికారులు పేర్కొటున్నారు.

శాసనసభ
మంగళవారం 01 అక్టోబర్ - 2024



## ఘనంగా "బహిర్భూమి" ప్రీ రిలీజ్ ఈవెంట్

అక్టోబర్ 4వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతున్న మూవీ b హైదరాబాద్: నోయల్ , రిషిత నెల్లూరు హిరో హిరోయిన్లుగా నటిస్తున్న సినిమా "బహిర్భూమి". ఈ చిత్రాన్ని మహాకాళి ప్రొడక్షన్ బ్యానర్ పై మచ్చ వేణుమాధవ్ నిర్మిస్తున్నారు. రాంప్రసాద్ కొండూరు దర్శకత్వం వహిస్తున్నారు. బహిర్భూమి సినిమా అక్టోబర్ 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. తాజాగా ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత మచ్చ వేణు మాధవ్ మాట్లాడుతూ "ఈ రోజు మా "బహిర్భూమి" చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉంది. మా సినిమాకు సెట్ బాయ్ నుంచి హీరో వరకు ప్రతి ఒక్కరూ సపోర్ట్ చేశారు. ఇలాంటి మంచి మూవీ నిర్మించినందుకు ఆనందంగా ఉంది. అక్టోబర్ 4న "బహిర్భూమి" సినిమా రిలీజ్ చేస్తున్నాం. మరికొద్ది రోజుల్లో ఇతర భాషల్లోనూ మా సినిమాను రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. రేపు సాయంత్రం న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ బిల్ బోర్డ్ పై మా మూవీ ట్రైలర్ డిస్ ప్లే చేస్తాం. హాష్ ట్యాగ్ "బహిర్భూమి" అని సోషల్ మీడియా పోస్టులు చేసిన వారిలో ముగ్గురిని ఎంపిక చేసి ఒక్కొక్కరికి 5 వేల రూపాయల బహుమతి అందిస్తాం. థియేటర్ లో మా "బహిర్భూమి" సినిమా చూస్తారని కోరుకుంటున్నా" అన్నారు.

## ఆసుపత్రిలో అడ్మిట్ అయిన సూపర్ స్టార్ రజనీకాంత్



సూపర్ స్టార్ రజనీకాంత్ సోమవారం రాత్రి చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో చేరారు. కడుపునొప్పి రావడంతో ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆసుపత్రిలో చేరడానికి ముందు, రజనీకాంత్ ఇటీవల తన రాబోయే చిత్రం వేట్టయాన్ ఆడియో లాంచ్‌లో కనిపించారు.ఆడియో ఆవిష్కరణ కార్యక్రమంలో రజనీకాంత్ కొన్ని డ్యాన్సులు కూడా చేశారు.సూపర్ స్టార్ రజనీకాంత్ ఆరోగ్యం సోమవారం రాత్రి క్షీణించింది. ఆయనను చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో చేర్చారు. కడుపునొప్పి రావడంతో ఆస్పత్రిలో చేర్పించారు. 73 ఏళ్ల నటుడి పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సాయి సతీష్ బృందం నటుడిని పరీక్షిస్తున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.ఆసుపత్రిలో చేరడానికి ముందు, రజనీకాంత్ ఇటీవల తన రాబోయే చిత్రం వేట్టయాన్ ఆడియో లాంచ్‌లో కనిపించారు. అక్టోబరు 10న థియేటర్లలో విడుదల కానున్న వేట్టయాన్ ఆడియో వేడుకలో రజనీకాంత్ కొన్ని డ్యాన్సులు కూడా చేశారు. వేట్టైయాన్ రజనీకాంత్ 170వ సినిమా.రజనీకాంత్, అమితాబ్ బచ్చన్‌ల 'వెట్టయన్' ట్రైలర్ రేపు అంటే అక్టోబర్ 2 న విడుదల కాబోతోంది. ఈ చిత్రం అక్టోబర్ 10, 2024న థియేటర్లలోకి రానుంది. చిత్ర నిర్మాతలు ఇటీవల రజనీకాంత్ కొత్త పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. ఇందులో రజనీకాంత్ చాలా స్టైలిష్ లుక్‌లో గాజులు ధరించి కనిపిస్తారు. 'వెట్టయన్' చిత్రం పోస్టర్‌తో పాటు లక్ష్యం నిర్దేశించబడింది. ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్ పాత్ర ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌కు వ్యతిరేకంగా ఉండగా, రజనీకాంత్ ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ పాత్రలో కనిపించనున్నారు. ఈ క్లాష్‌ని, ఇద్దరు లెజెండ్స్ పవర్ ఫుల్ యాక్టింగ్‌ని మరోసారి చూసే అవకాశం ఉంటుంది.

## విరాట్ 27000



భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి అత్యంత అరుదైన రికార్డును నెలకొల్పాడు. బంగ్లాదేశ్‌తో కాన్పూర్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో 47 పరుగులు చేసిన కోహ్లి తన కెరీర్‌లో అద్భుత మైలురాయిని అందుకున్నాడు. అంతర్జాతీయ కెరీర్‌లో 27 వేల పరుగులను పూర్తి చేసుకున్న రెండో భారత క్రికెటర్‌గా కోహ్లి రికార్డు సృష్టించాడు. భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు సాధించిన రెండో భారత బ్యాటర్‌గా కోహ్లి నిలిచాడు. సచిన్ అంతర్జాతీయ కెరీర్‌లో 34,357 పరుగులు సాధించాడు. కోహ్లి 27000 పరుగులతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.కాగా, అంతర్జాతీయ క్రికెట్‌లో మరో ఇద్దరు క్రికెటర్లు మాత్రమే ఇలాంటి ఫీట్‌ను సాధించారు.శ్రీలంక స్టార్ కుమార సంగక్కర (28,016), ఆస్ట్రేలియా దిగ్గజం రికీ పాంటింగ్ (27,012)లు కూడా కెరీర్‌లో 27000 పరుగుల మైలురాయిని అందుకున్నారు. ఇది క్రమంలో అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యంత వేగంగా 27 వేల పరుగులను పూర్తి చేసుకున్న తొలి క్రికెటర్‌గా కోహ్లి కొత్త రికార్డును సృష్టించాడు. కోహ్లి 594 ఇన్నింగ్స్‌లలోనే ఈ మైలురాయిని అందుకున్నాడు. కాగా, సచిన్ 623 ఇన్నింగ్స్‌లలో ఈ ఘనత సాధించాడు. కాగా, భారత క్రికెట్‌లో కోహ్లి ఇప్పటికే ఎన్నో రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. కెరీర్ ముగిసేలోగా అతను మరిన్ని రికార్డులను తిరగరాయడం ఖాయంగా కనిపిస్తోంది.

## ఐపిఎల్ రిటెన్షన్‌పై బిసిసిఐ కీలక నిర్ణయం




ముంబై : వచ్చే ఏడాది ఐపిఎల్ మెగా వేలానికి సంబంధించిన రిటెన్షన్ పాలసీని బిసిసిఐ తాజాగా ప్రకటించింది. ఆరుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకోవడానికి ప్రతి ఫ్రాంచైజీకి అవకాశం ఇచ్చింది. ఇందులో ఓ రైట్ టు మ్యాచ్(ఆర్‌టిఎం) ఆప్షన్ ఉంది. టీమ్ పర్స్ వాల్యూను రూ.120 కోట్లకు పెంచింది. అట్టిపెట్టుకున్న ఐదుగురి ఆటగాళ్ల కోసం రూ.75 కోట్లు వెచ్చించాల్సి ఉంటుంది. ఈ సీజన్ నుంచి ప్రతి ప్లేయర్ ఆడే మ్యాచ్‌కు రూ.7.50 లక్షల ఫీజు ఇవ్వాలని బీసీసీఐ నిర్ణయించింది. అన్‌క్యాప్డ్ ప్లేయర్ నియమంను బీసీసీఐ మరలా తీసుకొచ్చింది.ఇక విదేశీ ఆటగాళ్ల విషయంలో బీసీసీఐ సంచలన నిర్ణయం తీసుకుంది. భారత ఆటగాళ్ల కంటే విదేశీ ఆటగాళ్లు ఎక్కువ డబ్బు పొందకుండా బిసిసిఐ ఓ రూల్‌ను కొత్తగా తీసుకొచ్చింది. వచ్చే ఐపిఎల్‌లో ఓ భారత ఆటగాడు అత్యధికంగా రూ.18 కోట్లు పలికితే.. ఐపిఎల్ 2026 మినీ వేలంలో విదేశీ ప్లేయర్స్ అంతకంటే ఎక్కువ ధరను సొంతంచేసుకోలేరు. ఒకవేళ ఎక్కువ ధర దక్కించుకున్నా.. రూ.18 కోట్లు మాత్రమే అతడికి దక్కుతాయి. మిగిలిన డబ్బు బిసిసిఐ ఖాతాలోకి చేరుతుంది. ఆ డబ్బును ఆటగాళ్ల సంక్షేమం కోసం బిసిసిఐ ఖర్చు చేయనుంది. ఎక్కువ ధర సొంతం చేసుకునేందుకు కొంతమంది విదేశీ ఆటగాళ్లు మెగా వేలంలో పాల్గొనకుండా.. మినీ వేలంలో బరిలోకి దిగుతున్నారు. గతేడాది మిచెల్ స్టార్క్, ప్యాట్ కమిన్స్ రికార్డు ధర పలికిన విషయం తెలిసిందే.

## తండేల్ శివరాత్రి సంబరం




శ్రీకాకుళం జిల్లా డి.మత్స్యలేశం గ్రామంలో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా రూపొందుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'తండేల్'. నాగచైతన్య, సాయిపల్లవి జంటగా నటిస్తున్న ఈ మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీకి చందూ మొండేటి దర్శకుడు.గీతా ఆర్ట్స్ పతాకంపై బన్నీ వాస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకాకుళంలో దక్షిణకాశీగా పేరు గాంచిన శైవక్షేత్రం శ్రీముఖలింగం. అక్కడ వైభవంగా జరిగే శివరాత్రి మహోత్సవాలను స్ఫూర్తిగా తీసుకొని అద్భుతమైన శివరాత్రి పాటను ఈ సినిమా కోసం చిత్రీకరించారు. దేవిశ్రీప్రసాద్ టైమ్‌లెస్ క్లాసిక్‌గా ఈ పాటను కంపోజ్ చేశారని, శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో వేలాదిమంది డ్యాన్సర్స్‌తో కలిసి నాగచైతన్య, సాయిపల్లవి ఈ పాటకోసం చేసిన డ్యాన్స్ కొన్నేళ్లపాటు గుర్తుండిపోతుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ సందర్భంగా ఈ సాంగ్ షూట్ నుంచి రెండు పోస్టర్లను మేకర్స్ విడుదల చేశారు. నాగచైతన్య, సాయిపల్లవి సంప్రదాయ దుస్తులతో ఈ పోస్టర్లో కనిపించారు. పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానున్న ఈ చిత్రానికి కెమెరా: షామ్‌దత్, సమర్పణ: అల్లు అరవింద్.

## మూడ్రోజుల్లో 304 కోట్లు

సెప్టెంబర్ 27న ఎన్టీఆర్ 'దేవర 1' చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదలైన విషయం తెలిసిందే. కొరటాల శివ దర్శకత్వంలో మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె, నందమూరి కల్యాణ్‌రామ్ నిర్మించిన ఈ చిత్రం తొలి రోజున 172 కోట్ల వసూళ్లను రాబట్టిందని, అదే స్పీడును కొనసాగిస్తూ ఈ వారాంతం ముగిసే వరకూ..అంటే మూడు రోజుల్లోనే 304కోట్ల గ్రాస్ కలెక్షన్లను సాధించిందని నిర్మాతలు తెలిపారు. 'ఇప్పటికే 80శాతం రికవరీ అయ్యింది, తెలుగు రాష్ట్రాల్లో 87.69 కోట్ల షేర్ సాధించిన ఈ సినిమా హిందీలోనూ మంచి వసూళ్లను రాబడుతున్నది. సముద్ర నేపథ్యంలో భయం లేని వారియర్స్ చుట్టూ అల్లిన ఈ కథ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నది. ఎన్టీఆర్ వన్‌మ్యాన్ షోగా 'దేవర'ను అభివర్ణిస్తున్నారు. అనిరుథ్ సంగీతం, రత్నవేలు ఛాయాగ్రహణం సినిమాను మరోస్థాయిలో నిలబెట్టాయి. జాన్వీకపూర్, సైఫ్ అలీఖాన్, ప్రకాశ్‌రాజ్, శ్రీకాంత్, షైన్ టామ్ చాకో నటించిన ఈ చిత్రం మరిన్ని రికార్డులతో దూసుకుపోవడం ఖాయం.' అని నిర్మాతలు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.






## అలా అయితే ఐటమ్‌సాంగ్‌కి రెడీ..

ఒకప్పుడు ఐటెంమ్ సాంగ్స్ అంటే.. వాటికోసం ప్రత్యేకంగా నర్తకీమణులుండేవారు. జయమాలిని, సిల్క్‌స్మిత, అనూరాథ.. ఇలా అనమాట. ఇప్పుడు ఆ బాధ్యతను కూడా స్టార్ హీరోయిన్లే మోసేస్తున్నారు.ఒక సినిమాలో హీరోయిన్‌గా చేస్తే ఎంత పారితోషికం ముడుతుందో.. ఒక్క పాటకు అంత పారితోషికం ఇస్తామంటే ఎవరు కాదంటారు చెప్పండి? ఐశ్వర్యరాయ్ దగ్గర్నుంచి శ్రియ, సమంత, కాజల్, తమన్నా రీసెంట్‌గా త్రిష.. ఇలా చాలామంది స్టార్ హీరోయిన్లు ఐటమ్ సాంగ్స్‌లో మెరిసన వారే.ఇప్పుడు ఈ లిస్ట్‌లో చేరడానికి బాలీవుడ్ భామ అనన్య పాండే కూడా సుముఖత వ్యక్తం చేస్తున్నది. ఇటీవల ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'ఐటమ్ సాంగ్స్‌లో చేయడానికి నాకెలాంటి అభ్యంతరం లేదు. కాకపోతే కథకు సంబంధం లేకుండా, కథ డిమాండ్ చేయకపోయినా కొందరు అనవసరంగా ఐటమ్ సాంగ్స్ పెడుతుంటారు. అలాంటి పాటల్లో నర్తించను, నటించను. నేను ఐటమ్ సాంగ్ చేస్తే అది కథలో ఉండాలి. కథ ఆ పాటను డిమాండ్ చేయాలి. అలాంటి పాట వస్తే తప్పకుండా ఐటమ్ సాంగ్ చేస్తా.' అని తెలిపింది అనన్య పాండే.

## టి20 సిరీస్‌కు బంగ్లా జట్టు ప్రకటన



ఢాక : ప్రస్తుతం జరుగున్న టెస్టు సిరీస్ అనంతరం భారత్ జరిగే టి20 సిరీస్‌కు బంగ్లాదేశ్ జట్టును ప్రకటించింది బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు. 15 మంది సభ్యులతో కూడిన జట్టును ఆదివారం ప్రకటించారు. కాగా, ఈ జట్టుకు నజ్ముల్ హొసైన్ శాంటో సారథిగా ఎంపికయ్యాడు. ఇక ఆల్‌రౌండర్ మెహిదీ హసన్‌ను సుదీర్ఘ విరామం అనంరతం తిరిగి జట్టులోకి తీసుకున్నారు. లెఫ్ట్ హ్యాండ్ ఓపెనింగ్ బ్యాటర్ పర్వేజ్ హొసేన్, లెఫ్ట్ ఆర్మ్ ఆర్థోడాక్స్ స్పిన్నర్ రకీబుల్ హసన్ జట్టులోకి ఎంట్రీ ఇచ్చారు. సీనియర్ ఆల్‌రౌండర్ షకీబ్ అల్ హసన్ టి20లకు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే.బంగ్లాదేశ్ జట్టు వివరాలు..నజ్ముల్ హొస్సేన్ శాంటో (కెప్టెన్), తంజిద్ హసన్ తమీమ్, పర్వేజ్ హుస్సేన్ ఎమోన్, తౌహిద్ హృదయ్, మహమూద్ ఉల్లా, లిట్టన్ కుమార్ దాస్, జాకెర్ అలీ అనిక్, మెహిదీ హసన్ మిరాజ్, షక్ మహేదీ హసన్, రిషద్ హొసేన్, ముస్తాఫిజుర్ రహ్మాన్, తస్కిన్ అహ్మద్, షోరిఫుల్ ఇస్లాం, తంజిమ్ హసన్ సాకిబ్, రకీబుల్ హసన్.

## మోమినల్ సెంచరీ...బంగ్లాదేశ్ 205/6



కాన్పూర్: గ్రీన్‌పార్క్‌లో భారత్ –బంగ్లాదేశ్ మధ్య జరుగుతున్న రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్ నాలుగో రోజు బంగ్లా జట్టు 66 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 205 పరుగులతో ఆటను కొనసాగిస్తోంది. మోమినల్ హక్ సెంచరీతో చెలరేగాడు. మిగిలిన బ్యాట్స్ మెన్లు నజ్ముల్ హుస్సేన్ శాంటో(31), షాద్మాన్ ఇస్లామ్(24), లిట్టన్ దాస్(13), ముష్ఫికర్ రహీమ్(11), షకీబ్ అల్ హసన్(09) పరుగులు చేసి ఔటయ్యారు. ప్రస్తుతం క్రీజులో మోమినల్ హక్(102), మెహిడీ హసన్ మిరాజ్(06) పరుగులు చేశారు. టీమిండియా బౌలర్లలో రవిచంద్రన్ అశ్విన్, అకాశ్ దీప్ చెరో రెండు వికెట్లు తీయగా జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ చెరో ఒక వికెట్ తీశారు. రెండో టెస్టు డ్రా అయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ సిరీస్ లో భారత జట్టు 1-0తో ముందంజలో ఉంది.






తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక

# జిల్లా అనుబంధం

|| మంగళవారం 01 అక్టోబర్ - 2024 || పేజీలు : 4


## ఎంబిబిఎస్ నిరుపేద విద్యార్థికి ప్రణవ గ్రూప్ చైర్మన్ బూరుగు రవికుమార్ ఆర్థిక సహాయం అందజేత



**చింతపల్లి, సెప్టెంబర్ 30 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** చింతపల్లి మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన ముదిగొండ అనిల్ కు గత సంవత్సరం ఎంబిబిఎస్ లో సీట్ సాధించాడు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన ముదిగొండ అనిల్ తల్లిదండ్రులు రాజా దాస్, తల్లి మేరెమ్మలు ఎంబీబీఎస్ లో సీటు సాధించిన విద్యార్థిని చదివించలేమని దిగులుతో ఉండడంతో ఆ నిరుపేద విద్యార్థి విషయాన్నీ తెలుసుకున్న ప్రణవ గ్రూప్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మొదటి సంవత్సరం 50వేల రూపాయలు ఆర్థిక సాయం గా అందజేయడం జరిగింది. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం కూడా ఆ విద్యార్థికి ఆదివారం నాడు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా ప్రణవ చారిటబుల్ ట్రస్ట్ గ్రూప్ అధినేత బురుగు రవికుమార్, ముదిగొండ అనిల్ కుమార్ కు మరో 50 వేల రూపాయలను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రణవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బూరుగు రవికుమార్, బూరుగు రాంబాబు, మాజీ ఎంపిటిసి బూరుగు ధనమ్మ, గార్లపాటి మల్లయ్య, మాజీ సర్పంచ్ అంగిరేకుల నాగభూషణం, జి.శ్రీనివాస్ రెడ్డి బూరుగు రాజ మల్లయ్య, బూరుగు వీర మల్లయ్య, బూరుగు బాల మల్లయ్య గ్రామ పెద్దలు బిజెపి కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎన్టీవీ వార్త కు స్పందన.. సీఎంఆర్ ధాన్యం పక్కదారిపై మంత్రి "తుమ్మల"కన్నెర్ర



**హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ఖమ్మం జిల్లాలో సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టడంపై వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కన్నెర్ర చేశారు. అధికారుల అలసత్వం మిల్లర్ల ఇష్టారాజ్యంతో కోట్లాది రూపాయల ధాన్యం అక్రమార్కుల చేతిలో కి వెళ్లడం పై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ కు మంత్రి తుమ్మల స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో అక్రమంగా ధాన్యం తరలింపు పై సమగ్ర దర్యాప్తు చేపట్టాలన్నారు. ధాన్యం పక్కదారి పట్టడానికి కారకులను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఈ వ్యవహారంపై ప్రత్యేక అధికారులతో లోతైన విచారణ చేపట్టి తక్షణమే ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని జిల్లా కలెక్టర్ ను మంత్రి ఆదేశించారు. జిల్లాలో కొందరు అధికారుల నిర్లక్ష్యం కారణంగా మిల్లర్లు అక్రమాలకు పాల్పడ్డారని దీనిలో బాధ్యులైన ఏ ఒక్కరిని వదిలే ప్రసక్తే లేదన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అక్రమాలకు పాల్పడిన రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృత్తం కాకుండా నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. బాధ్యతారహిత్యంగా వ్యవహరిస్తే ఎవరిని ఉపేక్షించవద్దన్నారు. పారదర్శక పాలనకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని, దుర్వినియోగానికి పాల్పడిన వారికి శిక్ష తప్పదన్నారు. ధాన్యం అక్రమ రవాణాపై ప్రత్యేక విచారణ జరిపి, బాధ్యులపై క్రిమినల్ నమోదు చేయాలన్నారు. అక్రమార్కులను కఠినంగా శిక్షించాలని మంత్రి తుమ్మల కలెక్టర్ ను ఆదేశించారు.

## ఏసీబీ అధికారులకు పట్టుపడ్డ చింతపల్లి పశువైద్యాధికారి

### 8 వేల రూపాయలను డిమాండ్ చేసి, 6000రూ. తీసుకుంటూ పట్టుబడ్డ జోసెఫ్ పాల్ .



కేసు నమోదు చేసి వివరాలు వెల్లడిస్తున్న ఏసీబీ డీఎస్పీ జగదీష్ చంద్ర



**చింతపల్లి, సెప్టెంబర్ 30 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** గేదెలకు ఆరోగ్య బీమా సర్టిఫికెట్ కోసం లంచం తీసుకుంటుండగా ఏసీబీకి చిక్కిన చింతపల్లి పశు వైద్యాధికారి జీ జోసఫ్ పాల్. ఈ సంఘటన నల్గొండ జిల్లా చింతపల్లి మండలంలో సోమవారం చోటుచేసుకుంది. చింతపల్లి మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామానికి చెందిన ఇరువురు య-ువరైతులు ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం స్కీం క్రింద బర్రెల కోసం 20 లక్షల రూపాయల రుణం కింద ఏపీజీవీబీ చింతపల్లి బ్యాంకులో దరఖాస్తు చేసుకోగా చేరో 5లక్షలు రూపాయలు మంజూరయ్యాయి. అయితే బర్రెలకు ఆరోగ్య భీమా (హెల్త్ సర్టిఫికెట్) కోసం పశు వైద్యాధికారి జి.జే పాల్ ను ఆరైతులు కలిశారు. రుణం మంజూరై 15 రోజులు కా వస్తున్నప్పటికీ ఫీల్డ్ మీదికి రమ్మని సదరు రైతులు పదే పదే కోరగా ఫీల్డ్ మీదికి వెళ్లి కొనుగోలు చేసిన బర్రెలను పరిశీలించి వాటికి ట్యాగులు కూడా వేశారు. అనంతరం ఆరోగ్య భీమ (బర్రెలకు) ధ్రువీకరించడానికి నిరాకరించి 8000 వేల రూపాయలు లంచం డిమాండ్ చేయడం జరిగింది. ఏపీజీవీబీ అధికారులు రైతులను ఆరోగ్య బీమా వెటర్నరీ ద్వారా ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని కోరగా వెటర్నరి డాక్టర్ జీజే పాల్ వద్దకు వెళ్లి బ్రతిమిలాడి 6వేల రూపాయలు లంచం ఇవ్వడానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. 6000 రూపాయలు ఇస్తామని రైతులు ఒప్పుకున్నప్పటికీ తీసుకోక పోగా రెండు, మూడు రోజుల నుండి వాయిదా వేసుకుంటూ వచ్చాడు పశు వైద్యాధికారి. ఈ నేపథ్యంలో విసిగి పోయిన రైతులు నల్లగొండ ఏసీబీ అధికారులను సంప్రదించారు. ఫిర్యాదు స్వీకరించిన అధికారులు సోమవారం రైతుల పేర్లు గోప్యంగా ఉంచి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఏసీబీ డీఎస్పీ జగదీష్ చంద్ర, ఎస్సైలు, వెంకట్రావు, రామారావుతో కలిసి చింతపల్లి పశువైద్య కార్యాలయంలో రైతుల నుండి డబ్బులు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని లంచంగా తీసుకున్న డబ్బులు సీజ్ చేసామని పత్రికా సమావేశంలో వివరించారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా వారి విధులు సక్రమంగా నిర్వహించకుండా ప్రజలను ఇబ్బందులు పెడుతూ లంచాలు అడిగితే 1064 అనే నెంబర్ కు ఫోన్ చేసి అవినీతి అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఏసిబి డిఎస్పి జగదీశ్ చంద్ర తెలిపారు. పశువైద్యాధికారి జీ. జోసెఫ్ పాల్ ను విచారణ అనంతరం రిమాండ్ కు తరలించనున్నట్లు పేర్కొన్నారు.

## దసరాకు 6 వేల ప్రత్యేక బస్సులు




**హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి :** దసరా పండుగను పురస్కరించుకుని, టీజీఎస్ఆర్టీసీ (తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ) 6,000 ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచనుంది. ఈ ప్రత్యేక బస్సులు ప్రస్తుత ప్రయాణికుల అవసరాలను తీర్చేందుకు, వివిధ ప్రాంతాలకు మరింత సౌకర్యంగా ప్రయాణం చేసేందుకు సర్వసాధారణమైన మార్గాల్లో నడుపుతారు. ప్రయాణికులు ఆన్‌లైన్ లేదా బస్సు స్టేషన్‌ల ద్వారా టిక్కెట్లు బుక్ చేసుకోవచ్చు. ఈ ప్రత్యేక సేవలు దసరా సమయంలో అనేక మందికి ప్రయోజనకరంగా ఉంటాయి, తద్వారా వారు ఈ పండుగను సుఖంగా జరుపుకోగలుగుతారు. అయితే.. హైదరాబాద్ శివారు నుంచి దసరాకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఓఆర్ఆర్ మీదుగా విజయవాడ, బెంగళూరుకు సర్వీసులు అందుబాటులో ఉంచనున్నట్లు ఆయన తెలిపారు. కరీంనగర్, నిజామాబాద్ మార్గాల్లో ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులు అందుబాటులో ఉండనున్నట్లు సజ్జనార్ వెల్లడించారు. ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని సజ్జనార్ పేర్కొన్నారు.

శాసనసభ
మంగళవారం 01 అక్టోబర్ - 2024

## నోముల దయానంద్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు'



**తుర్కయంజాల్, సెప్టెంబర్ 30:(శాసన సభ ) :** బీజేపీ సీనియర్ నేత, ఇబ్రహీంపట్నం కంటెస్టెడ్ ఎమ్మెల్యే నోముల దయానంద్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు ఇంజాపూర్‌లో ఘనంగా జరిగాయి. తన స్వగృహంలో దయానంద్‌ను కలిసి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. బీజేపీ ఎస్టీసెల్ రాష్ట్ర కోశాధికారి ధారవత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. దయానంద్‌కు శాలువాకప్పి సత్కరించారు, బోకేలతో సన్మానించారు.

## విద్యాదాయినిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు






**ఘట్టుప్పల్, సెప్టెంబర్ 30 శాసనసభ న్యూస్ :** విద్యాలయాలకు సెలవులు ప్రకటిస్తూనే పద్యంలో ముందస్తుగా కలురాం ఘుర్కా విద్యాదాయిని విద్యాలయంలో బతుకమ్మ పండుగ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ముస్తాబు చేశారు. విద్యార్థులు బతుకమ్మ చుట్టూ చేరి ఒక్కేసి పూవేసి చందమామ, ఒక జాము అయే సందమామా అంటూ ఆటపాటలతో అలరించారు. తెలంగాణ సాంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ సోమవారం అంగరంగ వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఊరికి దగ్గరలో ఇటుక బట్టీలు ఏర్పాటు చేయద్దని ప్రజావాణిలో దరఖాస్తు నమోదు

**- ఉన్న ఇటుక బట్టీలే వద్దనుకుంటే ఎన్నో కొత్త బట్టీలు వెలుస్తున్నాయి.**

**- వాయు కాలుష్యాన్ని, ప్రజల ఆరోగ్యాన్ని అరికట్టే వారెవరు..?**

**-బిజెపి నాయకులు కోడిదల శ్రీను**



**చింతపల్లి, సెప్టెంబర్ 30 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఇటుకల బట్టిలు ఎలాంటి అనుమతులు లేకుండా రూములు కడుతున్నారని, భూమిని చదును చేయడానికి బ్లాస్టింగ్ పెట్టి రాళ్ళు పగలుకొడుతున్నారని నర్సాలపల్లి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . బ్లాస్టింగ్ వలన పక్క రైతుపొలంలో పడి వరిసేను నష్టపోయిందని, ఇండ్లు పగుళ్ళు పడుతున్నాయన్నారు. కావున మాగ్రామ పరిధిలోవున్న ఇటుకల బట్టీలు ఆపగలరని గ్రామ ప్రజలు కోరుచున్నారు. ఇటుక బట్టీలు అక్రమంగా ఊరికి దగ్గర లో పెడుతున్నారు కావున బట్టీలవలన పొగ రావడంతో నసర్లపల్లి గ్రామ ప్రజలు అనారోగ్యానికి గురికావడం జరుగుతుందన్నారు. కావున ఇటుక బట్టీలు ఆపాలని ప్రజావాణి లో, స్థానిక పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేయడం జరిగింది. ఈకార్యక్రమం లో నసర్లపల్లి మాజీ ఎంపీటీసీ చెట్టుపల్లి కిష్టమ్మ రాములు, మాజీ ఉపసర్పంచ్ నల్ల కాశయ్య, బీజేపీ మండలం సీనియర్ నాయకులు కొడుదాల శ్రీను, టిఆర్ఎస్ మండల నాయకులు తోడేటి రవి, నల్ల అంజయ్య, సురేందర్, వెంకటరమణ, పల్లె సైదులు,నసర్లపల్లి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.



**హైదరాబాద్, శాసన సభ ప్రతినిధి :** పెండింగ్ ఫీజ్ రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ, బీసీ ఫ్రంట్ చైర్మన్ మల్లేష్ యాదవ్, ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద సోమవారం చేపట్టిన మహా ధర్నాలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య తో పాటు పలువురు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ వివిధ కాలేజీ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు స్కాలర్షిప్లు పెంచాలని లేనట్లయితే సచివాలయం ముట్టడి తో పాటు, రాష్ట్రాన్ని నిర్బంధిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుండా స్కాలర్షిప్ నిధులు పెంచకుండా మంత్రులు రాష్ట్రంలో తిరిగితే ఎక్కడికక్కడ అడ్డుకోవాలని విద్యార్థులకు ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా నాలుగు సంవత్సరాల ఫీజు బకాయిలను మంజూరు చేయకుండా కళాశాలలని నాన అవస్థలకు గురిచేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఉద్యమాల ద్వారానే బుద్ధి చెప్తామన్నారు.తక్షణమే దసరా పండుగ లోపు ఫీజు బకాయిలను విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న గురుకులాలలో మెరుగైన వసతులు కల్పించాలని ,ప్రతి బీసీ హాస్టల్ భవనాలని అద్దె భవనాలని ఖాళీ చేసి సొంత భవనాలు నిర్మించాలని దరఖాస్తు చేసుకున్న ప్రతి బీసీ విద్యార్థికి గురుకుల సీటు హాస్టల్ సీటు ఇవ్వాలన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఇందిరాపార్క్ వద్ద పదివేల మంది విద్యార్థులతో భారీ ర్యాలీని నిర్వహించి ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫ్రంట్ చైర్మన్ గోరిగా మల్లేష్ యాదవ్ బీసీ సంక్షేమ సంఘం గుడ్ జాబ్ కృష్ణ గుజసత్యం రాజేందర్ బిసి నిరుద్యోగ జేఏసీ నీలం వెంకటేష్, బీసీ యువజన సంఘం అంజి పగిళ్ల సతీష్ రాజకుమార్ అనంతయ్య ప్రభాకర్, హరికృష్ణ మహిళా నాయకురాలు కోటేశ్వరి,కరుణ, లత పాల్గొన్నారు.

## ఎలిమినేడులో ఎస్ కే ఎస్ ఎస్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

### - నిరుద్యోగ యువతకు ఇదొక సదవకాశం

### - ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు








**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 30 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో ఎస్ కే ఎస్ ఎస్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఎస్ కే ఎస్ ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, యువత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన కోరారు. ఈమెగా జాబ్ మేళాను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో 150 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోగా అందులో 50 మంది స్పాట్ సెలక్షన్ కావడం జరిగిందని, మిగతా వారికి అతి త్వరలోనే జాబ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. సెలక్షన్ అయినవారికి వారం రోజుల్లో పోస్టింగ్ ఇవ్వనున్నామని, దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ సత్యనారాయణ, ఫాక్స్ కాన్ జిఎం మురళి, మహేష్, ఎస్ కె ఎస్ ఎస్ డి ఎల్ డి ఎం.మూర్తి, , కృష్ణ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ మంద భారతి కుమార్, గ్రామానికి చెందిన నాయకులు యాదగిరి, జంగయ్య, శ్రీశైలం, బలరాం, బీరప్ప, శివశంకర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐ కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి




**చండూర్, సెప్టెంబర్ 30 శాసనసభ న్యూస్ :** చండూరు మండల కేంద్రంలోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పత్తి సీసీఐ కొనుగోలు కేంద్రాలలోని గ్రామాలకు కమిషన్ దారులు, దళారులు ప్రవేశించి ప్రారంభంలో ఉన్న ధరను గుంటూరు పత్తి కొనుగోలు కమిషన్ దారులు సిండికేట్ అయ్యి, 7400రూపాయల నుండి 5,500 రూపాయల వరకుదర తగ్గించారని అన్నారు. తేమ పేరుతోఅదనంగా 10నుండి 15 కిలోల తూకంవేస్తున్నారని,గ్రామాలలోఇంకా అదనంగా తూకంజోకుతూ ధరను పడగొడుతు, రైతుల శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆయన అన్నారు. పెరుగుతున్న మేస్త్రి మామూలు, లేబర్ చార్జీలు పెరుగుతున్నందువలన రైతు మీద భారం పడుతుందని ఆయన అన్నారు. దోపిడీదారుల నుండి రైతాంగాని కాపాడాలంటే వెంటనే ప్రతి నియోజకవర్గంలో సీసీఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి,మధ్య దళారుల నుండి రైతాంగాన్ని రక్షించాలని ఆయన ప్రభుత్వాని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ గౌడ్,సిఐటియు సీనియర్ నాయకులు చిట్టి మల్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## 116.2 కిలోమీటర్లలో మెట్రో రెండు దశ నిర్మాణం..

# కొత్త ఫ్యూచర్ సిటీకి ఏర్పాటు

**హైదరాబాద్ / శాసనసభ ప్రతినిధి :** హైదరాబాద్ లోని అన్ని ప్రాంతాలకు మెట్రో సౌకర్యం కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వం రెండో దశలో కొత్త కారిడార్లను చేపడుతోంది.ప్రధానంగా నగర శివారు ప్రాంతాల ప్రజలు నగరానికి సులభంగా రాకపోకలు సాగించేందుకు వీలుగా వీటిని ఏర్పాటు చేస్తున్నారు. దీంతో మొత్తం 116.2 కిలోమీటర్ల పొడవునా రెండు దశల్లో మెట్రోను నిర్మించనున్నారు. రూ. 32,237 కోట్ల అంచనా వ్యయంతో రెండో దశ మెట్రో రైలు పనులు చేపట్టనున్నారు. రెండవ దశలో, కొత్త ఫ్యూచర్ సీటీ కోసం మెట్రో ఏర్పాటు చేయబడుతుంది. విమానాశ్రయం నుండి స్కిల్ యూనివర్సిటీకి 40 కి.మీ. మేర మెట్రో లైన్ నిర్మిస్తారు. మెట్రో రైలు రెండో దశ డీపీఆర్‌లను ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షించిన సంగతి తెలిసిందే.విమానాశ్రయం మెట్రో అలైన్‌మెంట్ మార్చబడింది. ఆరాంఘర్-బెంగళూరు హైవేపై కొత్త హైకోర్టు మీదుగా విమానాశ్రయానికి మెట్రోను ఖరారు చేశారు. నాగోల్ %-% శంషాబాద్ విమానాశ్రయానికి 36.6 కి.మీ మార్గాన్ని ఆయన ఆమోదించారు. విమానాశ్రయ కారిడార్‌లో 1.6 కిలోమీటర్ల మేర మెట్రో భూగర్భంలోకి వెళ్లనుంది. రూ. 8 వేల కోట్ల అంచనా వ్యయంతో నాలుగో నగరానికి మెట్రో ఏర్పాటు కానుంది. మెట్రో రెండో దశ డీపీఆర్‌లను కేంద్ర ప్రభుత్వ అనుమతుల కోసం త్వరలో పంపనున్నారు. మొదటి దశలో 3 కారిడార్లలో 69 కి.మీ. మేరా మెట్రో నడుస్తుంది. రెండో దశలో మరో 6 కారిడార్లలో 116.2 కి.మీ. మేరా మెట్రో ప్రయాణం చేస్తుంది. రెండో దశ పూర్తయితే 9 కారిడార్లలో మొత్తం 185 కి.మీ. మెట్రో పరుగులు పెడుతుంది.





# ద్విచక్ర వాహనాల దొంగల అరెస్ట్, రిమాండ్

- యాచారం పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం
- 23 ద్విచక్రవాహన దొంగల వివరాలు వెల్లడించిన మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి






**యాచారం, సెప్టెంబర్ 30 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** వ్యసనాలకు అలవాటు పడి డబ్బుల కోసం ద్విచక్ర వాహనాలను చోరీ చేసి రైతులకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్న దొంగల ముఠాను పోలీసులు పట్టుకున్నారు. సోమవారం యాచారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఏసీపీ కెవిపి రాజు, గ్రీన్ ఫార్మా సిటీ సీఐ ఏ. నరసింహ్మారావు, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి వివరాలను వెల్లడించారు. తలకొండపల్లి మండలం వెంకట్రావు పేట గ్రామానికి చెందిన దుబ్బ హర్షవర్ధన్, (19), ఎడ్ల రాజు 29, మహమ్మద్ అమెర్ 22, బేత జంగయ్య 32, జాల నాగరాజు 24, మీరందరూ ముఠాగా ఏర్పడి ద్విచక్ర వాహనాల దొంగతనాలకు తెరలేపారని అన్నారు. 29వ తేదీన వాహనాల తనిఖీలో పట్టు పడగా, గ్రీన్ ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్ కు తరలించి పోలీసులు విచారించారు.దుబ్బ హర్షవర్ధన్, కు ద్విచక్ర వాహనాల చోరీలో అనుభవం ఉండడంతో అఫ్జల్ గంజ్, మహబూబ్ నగర్, ఇబ్రహీంపట్నం, ఆదిభట్ల, యాచారం, మంచాల ప్రాంతాల్లో బస్టాండ్ రెస్టారెంట్లు ఇతర ప్రాంతాల్లో మాస్టర్ కి తయారు చేసి పార్కింగ్ చేసిన 23 ద్విచక్ర వాహనాలను దొంగలించారు. కొన్ని రైతులకు విక్రయించారు. మరికొన్ని వాహనాలు తమ ఇంటి వద్ద దాచిపెట్టినట్లు ఒప్పుకోవడంతో దొంగలించిన మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకొని దొంగలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దొంగలను పట్టుకున్న ఎస్సై తేజం రెడ్డి, కానిస్టేబుళ్లు జె శ్రీను, హెచ్ సుందరయ్య, హాథిరామ్, నరేందర్, లకు డీసీపీ అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐలు శంకర్ కుమార్, సత్యనారాయణ, బభ్య నాయక్, పాల్గొన్నారు.

# రెండు లక్షల రుణమాఫీ రైతుబంధు, రైతు బీమా పథకాన్ని అమలు చేయాలి

## - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య




**చింతపల్లి, సెప్టెంబర్ 30 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** ఎన్నికల ముందు పేదలకు ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారీ ఐలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.సోమవారం రోజున మాల్ గ్రామములో జరిగిన గ్రామ శాఖ మహాసభకు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ఎన్నికల అనంతరం 2 లక్షల లోపు రుణమాఫీ అమలు చేస్తానని చెప్పి 40 శాతం మంది రైతులకు మాత్రమే మాఫీ చేయడం జరిగిందన్నారు.అందరికీ మాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా ప్రతి సంవత్సరం జూన్ మాసంలో రైతుల పెట్టుబడి కోసం రైతుబంధు పథకం ద్వారా సాయం అందించడం జరుగుతుంది. ఈ సంవత్సరం ఇప్పటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేయలేదు కనుక వెంటనే ఆర్థిక సాయం అందించాలని అలాగే చనిపోయిన రైతులకు ఐదు లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ గత ప్రభుత్వం చేసిన బీమా పథకాన్ని రెన్యూవల్ చేయకపోవడం మూలంగా రైతులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ పేరుతో ఇల్లు నిర్మిస్తామని చెప్పిన నేటికీ ఎక్కడ అమలు కాలేదని అమలు కాకపోగా రాష్ట్రంలో గూడులేని పేదలు ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుంటే తొలగిస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని వెంటనే ఆ విధానాన్ని విడనాడి అర్హులైన పేదలందరికీ గుడిసెలు వేసుకున్న కూలీలకు ఇళ్లను ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.హైదరాబాద్ నగరం తో పాటు ఆనుకొని ఉన్న జిల్లాల్లో అన్యాక్రాంతమైన ప్రభుత్వ కుంటలు,చెరువులు, నాళాలు, భూములులో అక్రమంగా ఏర్పరచుకున్న ఇండ్లను తొలగించడం హర్షించదగ్గ విషయమే కానీ పొట్టకూటి కోసం హైదరాబాదుకు వచ్చి జీవనం గడుపుతూ తల దాచుకోవడానికి , మూసి ఒడ్డున పేదలు వేసుకున్న గుడిసెలనకు పునరావాసం కల్పించకుండా ప్రత్యామ్నాయ మార్గం చూపకుండా తొలగించడం అన్యాయమని అన్నారు.ఎన్నికలముందు రాష్ట్రంలో రైతులకు కూలీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వ్యవసాయ కార్మికులకు ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 12,500 రూపాయలు ఇస్తానని చెప్పారు. నేటికి వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీల్ని అమలు చేయలేదు అలాగే పెన్షన్ 4000 రూపాయలు చేస్తామని చెప్పారు అదికూడా అమలుకు నోచుకోలేదు వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మండల కమిటీ సభ్యుడు తలారి కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్, మండల కార్యదర్శి ఉడుగుండ్ల రాములు, నాయకులు తలారి శివ, శిరసావాడ శ్రీను, మారగోని గణేష్, ఆలకుంట్ల రవి, ఆర్ అశోక్ ,సిద్ధ గొని నాగరాజు, మారగొని గిరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం తలారి శివను కార్యదర్శిగా, శిరసావాడ శీను ను సహాయ కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది.

# ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలి




**చండూర్, సెప్టెంబర్ 30 శాసనసభ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారంగా ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని సిపిఐ నల్గొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం మాధగోని నరసింహ భవనంలో నిర్వహించిన సిపిఐ మునుగోడు నియోజకవర్గస్థాయి జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రజాసంఘాల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారమే ఎలాంటి కట్ ఆఫ్ తేదీ లేకుండా ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చాలామంది రైతులు రుణమాఫీ కాక బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రైతు బంధు డబ్బులు కూడా రైతు ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సిపిఐ చండూరు మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజా చారి, నలపరాజు రామలింగయ్య, బొల్గూరి నరసింహ, రామచంద్రయ్య, తీర్పారి వెంకటేశ్వర్లు, జిల్లా పార్టీ కౌన్సిల్ సభ్యులు ఈదుల బిక్షం రెడ్డి, చాపల శ్రీను, సూదన బోయిన రమేష్, భాస్కర్, బూడిద సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రాతో నష్టపోయిన పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

## మంత్రి సురేఖకు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలి
## పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క
## ఆ పోస్టులు పెట్టిన వారిని పార్టీ నుంచి బహిష్కరించాలి: మంత్రి పొన్నం తిమ్మాపూర్,



**మానకొండూర్, సెప్టెంబరు 30 శాసనసభ న్యూస్ :** హైడ్రాతో నష్టపోయిన పేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని పంచాయితీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క భరోసా ఇచ్చారు. కరీంనగర్ జిల్లా మానకొండూర్‌లో సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని చెరువులు, కుంటలతోపాటు మూసీ నదీ పరివాహక ప్రాంతాన్ని వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు ఆక్రమించుకొని, అక్రమ కట్టడాలను నిర్మించారని ఆరోపించారు. ఇబ్బందులు భవిష్యత్తులో లేకుండా చేసేందుకు అక్రమ కట్టడాలను హైడ్రాతో కూల్చి వేయిస్తున్నారని, అంతే తప్ప పేదలకు నష్టం చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఎంత మాత్రం లేదని పేర్కొన్నారు.ఒకవేళ పేదలకు నిజంగా అన్యాయం జరిగితే ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. అక్రమ నిర్మాణాలను తొలగిస్తే అక్రమార్కులకు మద్దతు తెలుపుతూ మాజీ మంత్రులు హరీశరావు, కేటీఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. మరోవైపు తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్‌లో సీతక్క మాట్లాడుతూ.. మంత్రి కొండా సురేఖను ట్రోల్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ వారు సోషల్ మీడియాలో అసభ్యంగా పోస్టులు పెట్టారని, అందుకు ఆ పార్టీ వారు సురేఖకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కొండా సురేఖపైట్క పోస్టులు పెట్టిన వారిని పార్టీలో నుంచి బహిష్కరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

# ప్రజావాణికి (78 ) ఫిర్యాదులు





**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సెప్టెంబర్ 30 ఇబ్రహీంపట్నం శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులకు సూచించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 78 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కె.శశాంక కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అంతే కాకుండా రాష్ట్ర ప్రజాపాలన నుండి జిల్లాకు వచ్చిన ఫిర్యాదులను కూడా వెనువెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తుల వివరాలను నమోదుకై రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు. రిజిస్టర్ లో నమోదు చేయడం ద్వారా ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి వాటిలో ఎన్ని పరిష్కరించడం జరిగిందని, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయని తెలుస్తుందని తెలిపారు. ప్రజావాణికి వచ్చేటప్పుడు ఆయా శాఖల జిల్లా అధికారులు రిజిస్టర్ తీసుకొని, ప్రజావాణి కార్యక్రుమానికి హాజరుకావాలని తెలిపారు. ప్రజావాణి అనంతరం రిజిస్టర్ లో పొందుపర్చిన అర్జీల వివరాలను, వాటి స్టేటస్ గూర్చి ప్రత్యేకంగా విచారించడం జరుగుతుందన్నారు. మండలాల్లో కేటాయించిన ప్రత్యేక అధికారులు జిల్లా లోని ప్రభుత్వ హాస్టల్ లను ప్రత్యేక



అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షన చేసి పూర్తి సమాచారం అందిచాలని అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీల్లో ఇప్పటికే కేటాయించి ప్రత్యేక అధికారులు వారంలో మూడు రోజుల వ్యవధిలో గ్రామాల్లో అందుబాటులో ఉండి స్థానికంగా ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. హాస్టల్ లో నిర్లక్ష దోరని కనిపించకుండా స్పెషల్ ఆఫీసర్లే కాకుండా జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ, బిసి, మైనారిటీ శాఖల అధికారులు, జిల్లా విద్య అధికారులు ప్రత్యేక శద్ర వహించి పర్యవేక్షించాలన్నారు. ప్రస్తుతం దసర సెలవులు ఉన్నందున దసర సెలవుల అనంతరం ఈ కార్యచరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. అక్టోబర్ రెండవ వారం తరువాత స్పెషల్ ఆఫీసర్ల పనితీరును ప్రతివారం అధికారులు రిపోర్ట్ ను అందజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతీమా సింగ్, డిఆర్ ఓ సంగీత, డిఆర్ డిఓ శ్రీలత, డిపిఓ సురేష్ మోహన్, జిల్లా అధికారులు, తదితర వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
కేంద్ర ప్రభుత్వంచే గుర్తించబడిన తెలంగాణ శాసనసభ
తెలుగు దిన పత్రికలో ఈ ప్రాంతాల్లో వార్తలు
సేకరించడానికి విలేకరులు కావలెను.
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు
నల్గొండ జిల్లాలో ఖాళీగా ఉన్న డేట్ లైన్లు
నల్గొండ జిల్లా: చందంపేట, డిండి, పి.ఏ.పల్లి, నాంపల్లి, మర్రిగూడ, గుర్రంపోడు, చండూర్, మునుగోడు, హాలియా, పెదవూర, నిడుమనూరు, నల్గొండ, కనగల్, మిర్యాలగూడ, త్రిపురారం, కట్టంగూర్, తిప్పర్తి, నకిరేకల్ తదితర ప్రాంతలలో పనిచేయుటకు ఆసక్తిగల వారు క్రింది ఫోన్ నంబర్లకు సంప్రదించండి.
తెలంగాణ శాసనసభ దినపత్రిక నెట్‌వర్క్ ఇంచార్జ్ వెంకటేశ్
సెల్: 9949360937,9100900931